తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఆంధ్ర ప్రదేశ్

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి : 04 సంచిక : 187 విజయవాడ సంపాదకులు బి.అనిల్ కుమార్ 29-నవంబర్ 2024 పేజీలు : 16 వెల రూ.6/



## సెకి ఒప్పందంలో అవినీతి ప్రశ్నే లేదు : జగన్

అమరావతి: ఒప్పందం జరిగింది కేంద్ర ప్రభుత్వం(సెకి), రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమేనని.. ఏపీ చరిత్రలోనే నిలిచిపోయే అత్యంత చవకైన ఈ ఒప్పందంపై బురద జల్లుతూ రాతలు రాయడం ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్. తాడేపల్లిలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రైతులకు ఉచిత కరెంట్ అనేది ఒక కల. దీనివల్ల రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి.



## ఏపీ, తెలంగాణ తోడేస్తున్నయ్

### శ్రీశైలంలో పడిపోతున్న నీటి మట్టాలు

వేసవికి ముందే అడుగంటే ప్రమాదం
ప్రస్తుత నీటి మట్టం 130 టీఎంసీలే
గరిష్ట నీటి నిల్వ 215 టీఎంసీలు
విద్యుత్ ఉత్పత్తి పెంచిన ఇరు రాష్ట్రాలు
యాసంగి పంటలకు సాగునీరు ఎట్లా?
ఆందోళనలో ఆయకట్టుదారులు
హైదరాబాద్ :ఆయకట్టుదారుల్లో ఆందోళన ప్రారంభమైంది.

హైదరాబాద్ : శ్రీశైలం ప్రాజెక్టు నిల్వలు భారీగా పడిపోయాయి. దీంతో ఆయకట్టుదారుల్లో ఆందోళన ప్రారంభమైంది. గురువారం నాటికి అధికారులు వెల్లడించిన ప్రకారం శ్రీశైలం ప్రాజెక్టులో 130 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులో గరిష్ఠ నీటి నిల్వ 215 టీఎంసీలు. సుమారు 95 టీఎంసీలు తక్కువగా ఉన్నాయి.

నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం ఉత్తర వాయవ్య దిశగా గంటకు 12 కి.మీ వేగంతో కదులుతూ ట్రింకోమలీకి తూర్పుగా 110 కిలోమీటర్లు, నాగపట్నానికి ఆగ్నేయంగా 350 కిలోమీటర్లు, పుదుచ్చేరికి ఆగ్నేయంగా 450 కిలోమీటర్లు, చెన్నైకి ఆగ్నేయంగా 500 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని విశాఖ వాతావరణ శాఖ తుపాను హెచ్చరిక కేంద్రం తెలిపింది. ఇది బుధవారం సాయంత్రం తుపాను (ఫెంగల్)గా బలపడింది. దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేశారు అధికారులు.






## ప్రియాంక గాంధీ అను నేను..

లోక్?సభలో ఎంపీగా ప్రమాణ స్వీకారం
ప్రమాణం చేయించిన స్పీకర్? ఓం బిర్లా
చేతిలో రాజ్యాంగం పుసక్తంతో ప్రమాణం
పార్లమెంట్?లో కనిపించనున్న సోనియా, రాహుల్?, ప్రియాంక

-మిగతా3లో



## సంబరాల సభ..
## హాసన్‌లో నిర్వహణకు సీఎం కసరత్తు

- 2 లక్షల మందిని సమీకరించే యత్నం
- దేవెగౌడపై పంతం కోసమే

బెంగళూరు: ఒకే దెబ్బకు రెండు పిట్టలు అనేలా సీఎం సిద్ధరామయ్య(వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. 'ముడా' కేసులో తనపై వచ్చిన ఆరోపణలను తిప్పికొట్టడంతోపాటు ఉప ఎన్నికల్లో జేడీఎస్ పార్టీ ఓటమితో ఖంగు తిన్న తరుణంలోనే బలప్రదర్శనకు సిద్ధమయ్యారు. మూడు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో చన్నపట్టణలో నిఖిల్ ఓటమి అధికార కాంగ్రెస్?కు ఎనలేని సంతోషాన్ని కలిగించింది. వివరాలు 2లో



## టిడ్కో ఇళ్ల వ్యవహారంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి,నవంబర్ 28: గత జగన్ ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్ల వ్యవహారంలో పలు కీలక పరిణామాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గురువారం కీలక నిర్ణయం తీసుకుంది.

అక్షర విజేత

శుక్రవారం 29 నవంబర్ 2024

# ఏపీ, తెలంగాణ తోడేస్తున్నయ్!

## శ్రీశైలంలో పడిపోతున్న నీటి మట్టాలు

వేసవికి ముందే అడుగంటే ప్రమాదం

ప్రస్తుత నీటి మట్టం 130 టీఎంసీలే

గరిష్ట నీటి నిల్వ 215 టీఎంసీలు

విద్యుత్ ఉత్పత్తి పెంచిన ఇరు రాష్ట్రాలు

యాసంగి పంటలకు సాగునీరు ఎట్లా?

ఆందోళనలో ఆయకట్టుదారులు

హైదరాబాద్ :

శ్రీశైలం ప్రాజెక్టు నిల్వలు భారీగా పడిపోయాయి. దీంతో ఆయకట్టుదారుల్లో ఆందోళన ప్రారంభమైంది. గురువారం నాటికి అధికారులు వెల్లడించిన ప్రకారం శ్రీశైలం ప్రాజెక్టులో 130 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులో గరిష్ఠ నీటి నిల్వ 215 టీఎంసీలు. సుమారు 95 టీఎంసీలు తక్కువగా ఉన్నాయి. తెలంగాణ యాసంగి పంటలకు సాగు నీరు అందుతుందో లేదో అని ఆయకట్టుదారులు ఆందోళన చెందుతున్నారు.

**వర్షాలు బాగా కురిశాయి.. కానీ**

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది విస్తారంగా వర్షాలు కురిశాయి. ఈ వర్షాలకు నెల రోజుల ముందుగానే ప్రాజెక్టు నిండింది. దాదాపు రెండు నెలల పాటు విస్తారంగా వర్షాలు కురవడంతో వరద నీరు నాగార్జున సాగర్ ద్వారా కృష్ణ నదిలోకి విడిచిపెట్టారు. అలాగే కృష్ణ నదికి భారీ వరదలు కూడా వచ్చాయి. శ్రీశైలం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆరు కంటే ఎక్కువ సార్లు గేట్లను ఎత్తి దిగువకు నీరు విడిచిపెట్టారు. నెల రోజుల క్రితం వరకు నిండు కుండలా ఉన్న శ్రీశైలం జలాశయం నీటి నిల్వలు దారుణంగా పడిపోయాయి.

విద్యుత్ ఉత్పత్తి పెంచి ఏపీ, తెలంగాణ

%శ్రీశైలం ప్రాజెక్టులో నీటి నిల్వలు భారీగా ఉండడంతో ఆంధ్రా, తెలంగాణకు చెందిన జల విద్యుత్ కేంద్రాలు విద్యుత్ ఉత్పత్తి పెంచాయి. ఈ కారణంతోనే శ్రీశైలం నీటి నిల్వ దారుణంగా పడిపోయినట్లు తెలుస్తోంది. ప్రతి రోజు విద్యుత్ ఉత్పత్తి కోసం నీటి వినియోగిస్తుండగా అవుట్ ఫ్లో 35,315 క్యూసెక్కులు ఉంటుంది. దీంతో శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 867.40 అడుగులకు చేరుకుంది. కుడి గట్టులో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేయగా, ఎడమగట్టులో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. అయితే ఔట్ ఫ్లో ఇలానే కొనసాగితే మరో రెండు నెలల్లో శ్రీశైలం జలాశయం పూర్తిగా అడుగంటిపోతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# సెకి ఒప్పందంలో అవినీతి ప్రశ్నే లేదు : జగన్

అమరావతి: ఒప్పందం జరిగింది కేంద్ర ప్రభుత్వం(సెకి), రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమేనని.. ఏపీ చరిత్రలోనే నిలిచిపోయే అత్యంత చవకైన ఈ ఒప్పందంపై బురద జల్లుతూ రాతలు రాయడం ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్. తాడేపల్లిలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రైతులకు ఉచిత కరెంట్ అనేది ఒక కల. దీనివల్ల రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి. బాబు హయాంలో డిస్కంల పరిస్థితి దయనీయంగా మారింది. డిస్కంలను నిర్వీర్యం చేశారాయన. చంద్రబాబు చేసిన సోలార్ పవర్ ఒప్పందాలు రూ.5.90తో చేసుకున్నారు. డిస్కంల అప్పులను 86 వేల కోట్లకు పెంచారు. మా హయాంలో డిస్కంలను నిలబెట్టే ప్రయత్నం చేశాం. పగటి పూటే రైతులకు 9 గంటల కరెంట్ ఇవ్వగలిగాం. ఉచిత కరెంట్ కోసం రూ.9 వేల కోట్లు ఖర్చు చేశాం.

ఆ టైంలో యూనిట్‌ను 2.40 నుంచి 2.50 రూ. చొప్పున సప్లై సేందుకు 24 బిడ్లు వచ్చాయి. కానీ, చంద్రగ్రహణం ఆ ప్రక్రియకు అడ్డం పడింది. కోర్టుల ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీనికోసం మేం వివిధ కోర్టులో పోరాడాల్సి వచ్చింది. అలాంటి టైంలో.. 2021 సెప్టెంబర్ 15వ తేదీన కేంద్ర ప్రభుత్వం (సెకి) నుంచి తియ్యటి కబురుతో ఓ లేఖ వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ చర్యలను పొగుడుతూ.. రైతుల పట్ల ప్రదర్శిస్తున్న ప్రత్యేక శ్రద్ధను సెకీ అభినందించింది. యూనిట్‌కు రూ.2.49కే.. మొత్తంగా 9 వేల మెగా వాట్ల పవర్‌ను అందుబాటులోకి ఇస్తాం అంటూ పేర్కొంది. ఇందులో 2024 సెప్టెంబర్‌లో 3 వేల మెగా వాట్ల విద్యుత్ అందుబాటులోకి వస్తుందని చెప్పింది. ఇది ఏపీ చరిత్రలోనే అతితక్కువ ధరకు అందించిన పవర్ ఆఫర్ ఇది.

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రశంసిస్తూ.. ఆ సంకల్పానికి తోడుగా ఉంటామని లేఖ రాసింది. మేమే పవర్ సప్లై చేస్తామని చెప్పింది. ఇక్కడ మూడో పార్టీ ఎక్కడుంది?. రెండోది.. రూ.2.49కి అందుబాటులోకి ఇస్తాం అంటూ పేర్కొంది. ఇది ఏపీ చరిత్రలోనే అతితక్కువ ధరకు అందించే ఒప్పందం. ఐఎస్‌టీఎస్ (ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు) ఛార్జీలు లేకుండా(యూనిట్‌కు రూ.1.98పైసా చొప్పున).. స్పెషల్ ఇంటెన్సివ్ ఇస్తానంది. ఇక్కడ.. యూనిట్ రూ.2.61 మనకు కలిసి వస్తుంది. ఏడాది 4,400 కోట్లు కలిసి వస్తాయి. ఒప్పందం ప్రకారం పాతికేళ్లకు.. లక్షల కోట్లు కలిసి వచ్చేవి.

ఏపీ చరిత్రలోనే అత్యంత చవకైన విద్యుత్ కొనుగోలు ఒప్పందం ఇది. లక్షల కోట్లు ఆదాయం ఆదా కావడం సంపద సృష్టి కాదా?. ఇది చరిత్రలో నిలిచిపోయే ఒప్పందం. ఇలాంటి ఒప్పందానికి స్పందించకున్నా.. చంద్రబాబు, ఆయన అనుకూల మీడియా ఊరుకునేవా?. నన్ను ఏమనేవారు.

చంద్రబాబు హయాంలో చేసుకున్న విండ్, సోలార్ పవర్ ఒప్పందాలతో ఏపీకి అదనపు భారం పడింది. చంద్రబాబు పీపీఏల వల్ల రూ.2 వేల కోట్ల భారం పడింది. అదనంగా రూ.3.41రూ. కట్టాల్సి వచ్చింది. రూ.5.90 తక్కువా? రూ.2.49 తక్కువా?. అంత దిక్కుమాలిన రేట్లకు ఒప్పందాలు చేసిన చంద్రబాబు మంచోడా?. ఇంత తక్కువ ధరకు ఆఫర్‌కు స్పందించి.. రాష్ట్రానికి మంచి జరిగే ఒప్పందం చేసుకున్న నేను మంచివాడినా?.

జగన్ ఆలోచనలతో.. 25 ఏళ్లకు లక్షల కోట్ల ఆదాయం కలిసొస్తే.. చంద్రబాబు ఒప్పందాలతో అదే పాతికేళ్లకు 87 వేల కోట్ల సంపద ఆవిరి అయ్యేది. సంపదను ఆవిరి చేసిన చంద్రబాబు మంచోడా?. భవిష్యత్తు కోసం ఆలోచించిన నేను మంచోడినా?. చంద్రబాబు తెలిసి చేస్తోంది ధర్మమేనా?.

కేంద్రం ప్రతిపాదన టైంలోనే.. కేబినెట్ సమావేశం జరిగింది. సెకి ప్రతిపాదనపై.. మంచి చెడులు చెప్పాలని ఇంధన శాఖను ఆదేశించాం. సుమారు 40 రోజులు అధ్యయనం జరిగింది. కేబినెట్ సుదీర్ఘంగా చర్చించి జరిపిన ఒప్పందం ఇది. 2021 నవంబర్ 11న ఏపీఈఆర్సీ అనుమతించింది. ఏపీ గవర్నమెంట్(ఒడిస్కంలు), సెకి మధ్య జరిగిన ఒప్పందమే ఇది. 2021 డిసెంబర్ 1వ తేదీన జరిగిన ఈ పవర్ సేల్ అగ్రిమెంట్‌లో మూడో పార్టీనే లేదు. చారిత్రక ఘట్టం జరిగితే.. దుష్ప్రచారం చేస్తున్నారు అని జగన్ స్పష్టం చేశారాయన.

ఇదే సెకి మరికొన్ని స్టేట్స్‌తో కూడా పవర్ సేల్ ఒప్పందం చేసుకుంది. అన్నింటికంటే తక్కువ ఇచ్చింది ఏపీకే. ఇంత చవకైన ఒప్పందం ఇంతకు ముందెన్నడూ జరగలేదు.కానీ, చంద్రబాబు, ఆయన అనుకూల మీడియా, సగం సగం తెలివి ఉన్న ఆయన తరఫునవాళ్లు కొందరు ఈ ఒప్పందాన్ని వక్రీకరిస్తున్నారు. గుజరాత్‌లో 1.90తో ఒప్పందం చేసుకుంటుందని చంద్రబాబు అంటున్నారు. ఈనాడు గుజరాత్‌ను రిఫరెన్స్‌గా చెబుతోంది. కానీ, గుజరాత్ నుంచి తెప్పించి ఉంటే.. ఇంటర్ మిషన్ ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు పడేవి. గుజరాత్, రాజస్థాన్ పవర్ జనరేషన్ కాస్ట్ గురించి మాట్లాడుతున్నారు. ట్రాన్స్‌మిషన్ ఛార్జ్ గురించి ఎందుకు మాట్లాడడం లేదు. ఇప్పుడు గుజరాత్‌లో సెకీ పిలిచిన టెండర్లు రూ.2.62కి తక్కువ లేవు. మంచి చేసిన వాళ్ల మీద రాళ్లు వేస్తునన్నారు. ఇది చరిత్రలో నిలిచిపోయే ఘట్టం. అయినా.. చంద్రబాబు, ఆయన సోషల్ మీడియా ఇంతలా వక్రీకరించి మాట్లాడడం ధర్మమేనా?. అని ప్రశ్నించారు.

ఇక పారిశ్రామిక వేత్త అదానికి ఎపిలో అనేక ప్రాజెక్ట్ లున్నాయి,అనేక సందర్భాలలో ఆయన నన్ను కలిశారు.. నేను ఆయన్ను కలిశాను.. అంతమాత్రాన లంచాలు స్వీకరించానని ప్రచారం చ్చేరా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు జగన్. అమెరికా పేర్కొన్న ఛార్జీ షీట్ లో తన పేరు ఎక్కడా లేదని, ఇక్కడ మాత్ర తానేదే తప్పు చేసినట్లుగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.. తనపై దుష్ప్రచారం చేస్తున్నవారిపై వంద కోట్లకు పరువు నష్ట దావావేస్తానని అన్నారు జగన్.

# ఒక రోజు ముందుగానే సామాజిక పింఛన్ల పంపిణీ

విశాఖ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక రోజు ముందుగానే సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తోంది. వచ్చే నెల (డిసెంబర్) ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఈ నెల 30నే (శనివారం) పెన్షన్లు పంపిణీ చేయనుంది. విశాఖ జిల్లాలో1,61584 మంది పెన్షన్ దారులు ఉన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు పెన్షన్ పంపిణీకి అన్ని ఏర్పాటు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజిక పింఛన్లు ప్రతి నెలా 1వ తేదీన పంపిణీ చేస్తున్నారు. 1వ తేదీ సెలవు దినం అయితే ముందు రోజు ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ చేస్తోంది. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా శుక్రవారం జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశం జరగనుంది. మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన భేటీ జరుగుతుంది. ఈ సమావేశానికి 117 అంశాలతో అజెండా సిద్ధం చేశారు.

కాగా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గత నెల అక్టోబర్ మొదటిరోజే రాష్ట్రవ్యాప్తంగా 62.88 లక్షల మందికి అందజేశారు. సచివాలయ ఉద్యోగులు ఉదయాన్నే పెన్షన్‌దారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు పంపిణీని ప్రారంభించి 97.64 శాతం పూర్తి చేశారు. ప్రభుత్వం ఉద్యోగుల బదిలీ ప్రక్రియ పూర్తి చేసినప్పటికీ పెన్షన్ల పంపిణీ ప్రక్రియ సజావుగా సాగేందుకు వారిని అక్టోబరు మూడో తేదీ వరకు కొత్త ప్రదేశాల్లో జాయిన్ కావొద్దని సూచించారు. దీంతో ఉద్యోగులు వీలయినంత వరకు తొలి రోజే పెన్షన్ల పంపిణీ పూర్తి చేసే ప్రయత్నం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కర్నూలు జిల్లా పుచ్చకాయలమాడలో పెన్షన్ల పంపిణీ చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. గత ప్రభుత్వం ఎవరైనా స్థానికంగా పెన్షన్ తీసుకోకపోతే మరుసటి నెలలో ఇచ్చేందుకు నిరాకరించింది. అయితే టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వెసులుబాటు కల్పించింది. మూడు నెలలు పెన్షన్ తీసుకోకపోయినా ఆ మరుసటి నెల మొత్తం అందించేలా చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా దివ్యాంగ విద్యార్థులు స్థానికంగా అందుబాటులో లేకపోతే అలాంటివారికి వారు నివశించే ప్రాంతంలో పెన్షన్ ఇచ్చేలా ఏర్పాట్లు చేశారు.

**అభినందించిన సీఎం చంద్రబాబు**

పింఛన్ల పంపిణీ కార్యక్రమం అద్భుతంగా జరిగిందని, ఒక్క రోజులోనే 98 శాతం లబ్ధిదారులు తమ ఇంటి వద్దనే పింఛన్లు అందుకోవడం సంతృప్తినిచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీపై ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. రికార్డు స్థాయిలో 64.38 లక్షల మంది పింఛన్లు అందించిన సచివాలయ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు.

# బంగాళాఖాతంలో తుఫాన్:

## ఏపీలో పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ

నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం ఉత్తర వాయవ్య దిశగా గంటకు 12 కి.మీ వేగంతో కదులుతూ ట్రింకోమలీకి తూర్పుగా 110 కిలోమీటర్లు, నాగపట్నానికి ఆగ్నేయంగా 350 కిలోమీటర్లు, పుదుచ్చేరికి ఆగ్నేయంగా 450 కిలోమీటర్లు, చెన్నైకి ఆగ్నేయంగా 500 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని విశాఖ వాతావరణ శాఖ తుపాను హెచ్చరిక కేంద్రం తెలిపింది. ఇది బుధవారం సాయంత్రం తుపాను (ఫెంగల్)గా బలపడింది. దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేశారు అధికారులు.

ఫెంగల్ తుపాను శ్రీలంక తీరాన్ని దాటి తమిళనాడు తీరం వైపుకు కదిలే అవకాశముంది. ఈ నెల 30న దక్షిణ తమిళనాడు, శ్రీలంక మధ్యలో తీరం దాటే అవకాశాలు ఉన్నాయని, ఆ తర్వాత బలహీనపడి తీవ్ర వాయుగుండంగా మారనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ప్రాంతంలో పలు చోట్ల గురు, శుక్ర, శనివారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, రాయలసీమలో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశముంది. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు విస్తారంగా పడతాయని వెల్లడించింది.

ముఖ్యంగా నెల్లూరు, తిరుపతి జిల్లాలో తుపాను ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. తుపాను కారణంగా విశాఖపట్నం, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం పోర్టుల్లో ఒకటో నంబర్ ప్రమాద హెచ్చరిక.. కాకినాడ, గంగవరం పోర్టుల్లో సిగ్నల్ 4తో ఒకటో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మరో వైపు నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్‌లలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు.

మత్స్యకారులు ఎవరూ డిసెంబర్ 3 వరకూ వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు. ఫెంగల్ తుపాను దూసుకుకొస్తున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ సూచించారు. వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పంట పొలాల్లో నిలిచే అదనపు నీరు వీలైనంత త్వరగా బయటకు పోయేలా రైతులు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పండించిన ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలకు తరలించుకోవాలని తెలిపారు.

# ప్రియాంక గాంధీ అను నేను..

లోక్?సభలో ఎంపీగా ప్రమాణ స్వీకారం

ప్రమాణం చేయించిన స్పీకర్? ఓం బిర్లా

చేతిలో రాజ్యాంగం పుస్తకంతో ప్రమాణం

పార్లమెంట్?లో కనిపించనున్న సోనియా, రాహుల్?, ప్రియాంక



– %రూాంజవతీఅంవవవత్ –

ఆంధ్రప్రభ స్మార్ట్?, న్యూఢిల్లీ: వయానాడ్ నుంచి ఎంపీగా గెలిచిన ప్రియాంక గాంధీ లోక్‌సభలో గురువారం ప్రమాణస్వీకారం చేశారు. స్పీకర్ ఓం బిర్లా ఆమెతో ప్రమాణస్వీకారం చేయించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రియాంక భారీ విజయం సాధించారు. తన సమీప అభ్యర్థిపై ఏకంగా 4,10,931 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఈ ఏడాది జరిగిన లోక్?సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ 3.64 లక్షల ఓట్ల మెజార్టీతో గెలవగా.. ఆయన రికార్డును ప్రియాంక బ్రేక్ చేశారు. వయనాడ్ నుంచి మొదటిసారి లోక్?సభ స్థానం నుంచి పోటీ చేసిన ప్రియాంక భారీ మెజార్టీతో గెలవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.

మీ ప్రోత్సాహం మరువలేనిది..

ఈ సందర్భంగా ప్రియాంక తన గెలుపుపై ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రజలు తనపై చూపించిన విశ్వాసంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయాన్ని ప్రజల విజయంగా అభివర్ణించారు. పార్లమెంటులో మీ తరఫున తన గళాన్ని విప్పుతానని పేర్కొన్నారు. తన ప్రచారం కోసం పనిచేసిన యూడీఎఫ్‌లోని సహచరులు, కేరళలోని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తల్లి సోనియా గాంధీ, భర్త రాబర్ట్ వద్రా ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేనిదని కొనియాడారు.

ఆ ముగ్గురూ పార్లమెంట్?లోనే..

ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్, రాయ్‌బరేలీ నుంచి రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఆ తర్వాత ఆయన వయనాడ్ స్థానాన్ని వదులుకోవడంతో అక్కడ ఉప ఎన్నికల అనివార్యమైంది. ఆ స్థానం నుంచి ప్రియాంక మొదటిసారిగా ఎంపీగా పోటీ విజయం సాధించారు. మరోవైపు ఈ ఎన్నికల్లో రాయ్‌బరేలీ నుంచి పోటీ చేయకూడదని నిర్ణయించుకున్న సోనియా గాంధీ ఆ తర్వాత రాజ్యసభకు ఎన్నికయ్యారు. దీంతో ఇప్పుడు సోనియా గాంధీతో పాటు.. కొడుకు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పార్లమెంటులో కనిపించనున్నారు.

# టిడ్కో ఇళ్ల వ్యవహారంలో

## కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి,నవంబర్ 28: గత జగన్ ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్ల వ్యవహారంలో పలు కీలక పరిణామాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గురువారం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఆరోపణలపై విచారణ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందుకు సంబంధించిన కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ దర్యాప్తు నివేదికను నెల రోజుల్లో అందజేయాలని కమిటీని ప్రభుత్వం ఆదేశించింది.

అయితే 2019 నుంచి 24 మధ్య టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల జాబితా మార్చివేసినట్లు ఆరోపణలు వచ్చాయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో.. అంటే 2017-19 లో ఎంపిక చేసిన లబ్ధిదారులను మార్చేసి 2019 - 24లో కొత్తవారిని ఆ జాబితాలో చేర్చినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇక ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ కింద లబ్ధిదారుల డీడీలను బ్యాంకుల్లో సైతం సమర్పించక పోవటంపై కూడా విచారణ చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

అయితే గత ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్ల వ్యవహారంలో జరిగిన అవకతవకలపై విచారణ చేయిస్తామని ఇప్పటికే అసెంబ్లీలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో విచారణ కమిటీలో పురపాలక పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్, మెప్మా మిషన్ డైరెక్టర్, ఏపీ టిడ్కో ఎండీల ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల జాబితాను మార్చివేసిన వ్యవహారంతో పాటు బ్యాంకు డీడీల గోల్ మాల్ పైనా విచారణ చేయాలని కమిటీకి జారీ చేసిన ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది.

గత ప్రభుత్వ హయాంలో ప్రతి అంశంలో అవినీతి చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. చివరకు టిడ్కో ఇళ్లలో సైతం భార్షీ అవినీతి చోటు చేసుకుందంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇంకా చెప్పాలంటే.. 2014లో అధికారంలోకి వచ్చిన నాటి టీడీపీ ప్రభుత్వం రూపొందించిన లబ్ధి దారులు జాబితాను సైతం తారుమారు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇంకా చెప్పాలంటే.. నాటి జగన్ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిన వారికి ఆయా జాబితాలో చోటు కల్పించినట్లు ఓ ప్రచారం అయితే జోరుగా సాగింది.

ఇక చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం గత ప్రభుత్వ హాయంలో చోటు చేసుకున్న అవినీతిపై విచారణకు రంగం సిద్ధం చేసింది. అందులోభాగంగా టిడ్కో ఇళ్లపై విచారణకు కమిటీని ఏర్పాటు చేసి.. మాసం రోజుల్లో విచారణ జరిపి నివేదిక అందజేయాలంటూ జారీ చేసిన ఆదేశాల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది.


బంగాళాఖాతంలో తుఫాన్:

ఏపీలో పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ

నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం ఉత్తర వాయవ్య దిశగా గంటకు 12 కి.మీ వేగంతో కదులుతూ ట్రింకోమలీకి తూర్పుగా 110 కిలోమీటర్లు, నాగపట్నానికి ఆగ్నేయంగా 350 కిలోమీటర్లు, పుదుచ్చేరికి ఆగ్నేయంగా 450 కిలోమీటర్లు, చెన్నైకి ఆగ్నేయంగా 500 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని విశాఖ వాతావరణ శాఖ తుపాను హెచ్చరిక కేంద్రం తెలిపింది. ఇది బుధవారం సాయంత్రం తుపాను (ఫెంగల్)గా బలపడింది. దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేశారు అధికారులు.

ఫెంగల్ తుపాను శ్రీలంక తీరాన్ని దాటి తమిళనాడు తీరం వైపుకు కదిలే అవకాశముంది. ఈ నెల 30న దక్షిణ తమిళనాడు, శ్రీలంక మధ్యలో తీరం దాటే అవకాశాలు ఉన్నాయని, ఆ తర్వాత బలహీనపడి తీవ్ర వాయుగుండంగా మారనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ప్రాంతంలో పలు చోట్ల గురు, శుక్ర, శనివారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, రాయలసీమలో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశముంది. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు విస్తారంగా పడతాయని వెల్లడించింది.


ముఖ్యంగా నెల్లూరు, తిరుపతి జిల్లాలో తుపాను ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. తుపాను కారణంగా విశాఖపట్నం, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం పోర్టుల్లో ఒకటో నంబర్ ప్రమాద హెచ్చరిక.. కాకినాడ, గంగవరం పోర్టుల్లో సిగ్నల్ 4తో ఒకటో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మరో వైపు నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్‌లలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు.

మత్స్యకారులు ఎవరూ డిసెంబర్ 3 వరకూ వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు. ఫెంగల్ తుపాను దూసుకుకొస్తున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ సూచించారు. వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పంట పొలాల్లో నిలిచే అదనపు నీరు వీలైనంత త్వరగా బయటకు పోయేలా రైతులు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పండించిన ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలకు తరలించుకోవాలని తెలిపారు.


# ఢిల్లీలో పేలుడు.. హైటెన్షన్

దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు జరిగింది. రద్దీగా ఉండే ప్రశాంత్ విహార్‌లో ఓ స్వీట్ షాప్ వద్ద బాంబు పేలింది. పీవీఆర్ మల్టీప్లెక్స్ సమీపంలో పేలుడు జరగడం తీవ్ర కలకలం రేపింది. పేలుడు సమాచారంతో వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. అగ్నిమాపక సిబ్బంది కూడా అక్కడికి చేరుకున్నారు. పేలుడు జరిగిన ప్రాంతంలో తెల్లని పౌడర్ ను పోలీసులు గుర్తించారు. ఉదయం 11.48 గంటలకు పేలుడు జరగడంతో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పేలుడుతో ప్రాణ నష్టం జరగలేదని అధికారులు స్పష్టం చేశారు. ఆ ప్రాంతంలో ఆటో పార్క్ చేసిన డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డారని పోలీసులు వివరించారు. పేలుడు జరిగిన తర్వాత ఆ ప్రాంతాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ ఏరియాను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. పేలుడుకు గల కారణం ఏంటి అని లోతుగా విచారిస్తున్నారు.

# సంబరాల సభ.. హాసన్‌లో నిర్వహణకు సీఎం కసరత్తు



'ముడా' కేసులో తనపై వచ్చిన ఆరోపణలను తిప్పికొట్టడంతోపాటు ఉప ఎన్నికల్లో జేడీఎస్ పార్టీ ఓటమితో ఖంగు తిన్న తరుణంలోనే బలప్రదర్శనకు సిద్ధమయ్యారు. మూడు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో చన్నపట్టణలో నిఖిల్ ఓటమి అధికార కాంగ్రెస్?కు ఎనలేని సంతోషాన్ని కలిగించింది. చన్నపట్టణ ఎన్నిక ఓ విధంగా మాజీ ప్రధాని దేవెగౌడ, సీఎం సిద్దరామయ్యల మధ్య సమరం అనిపించేలా సాగింది.ఈ వార్తను కూడా చదవండి: ఓడిపోవడం బాధే.. అలాగని కుంగిపోయేది లేదుసిద్దరామయ్య ప్రభుత్వం కూలేంతవరకు విశ్రమించేది లేదని దేవెగౌడ శపథం బూని ప్రచారం చేశారు. ఎన్నికల్లో సిద్దరామయ్య కూడా ధీటుగానే పర్యటించి సవాళ్లు విసిరారు. దేవెగౌడ ఒక్కలిగలలో ఒకరికి కూడా ఎదగనివ్వలేదన్నారు. తాను బీసీ అనే కారణంతో వ్యతిరేకిస్తారన్నారు. కానీ వైకే రామయ్య, నాగేగౌడ, బచ్చేగౌడ, వరదేగౌడ, పుట్టణ్ణ, చలువరాయస్వామి, బాలకృష్ణ, బైరేగౌడ, కేఆర్ పేట చంద్రశేఖర్ వంటి ఎంతోమందిని దగనివ్వకుండా తొక్కిపెట్టారని ఆరోపించారు.%డీకే శివకుమార్, డీకే సురేశ్‌లను ముగించాలని ప్రస్తుతం కంకణం కట్టుకున్నారన్నారు. తాను జీటీ దేవేగౌడకు ముందుగానే హెచ్చరించానని లేదంటే ముగిస్తారని హెచ్చరించానన్నారు. కొడుకులాంటివారని చెప్పుకొంటూనే బీఎల్ శంకర్, వైకే రామయ్యలను ముగించారని ప్రచారం చేశారన్నారు.

ఉప ఎన్నికల ఫలితాలతో జేడీఎస్ పార్టీకి రామనగరలో ఉనికి లేకుండా పోయింది. హాసన్(%ఝఖఅ%)లోనూ ఎంపీ సీటు కోల్పోవడంతో భారీ దెబ్బ పడింది.

ఇటువంటి తరుణంలోనే దేవెగౌడ కంచుకోటగా ఉండే హాసన్‌లో భారీ సమావేశం నిర్వహించేందుకు సీఎం సిద్దరామయ్య కసరత్తు చేస్తున్నారు. మండ్య, మైసూరులనుంచే కనీసం 2లక్షలమందిని సమీకరించే ఆలోచనలో ఉన్నారు. భారీ సమావేశం ద్వారా సిద్దరామయ్య తన ప్రతిష్టను పెంచుకునేందుకు సిద్ధమయ్యారు. ఆయనకు ఆప్తులుగా ముద్రపడిన మంత్రులు మహదేవప్ప, రాజణ్ణలను రంగంలోకి దింపారు.

## స్వయం సహాయక సంఘాల ప్రొఫైలింగ్ ప్రక్రియ ఆలస్యంగా సాగడం పై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రత్తిపాటి



### -మెప్మా సిబ్బందితో జరిగిన సమీక్షలో పలు అంశాలపై చర్చించిన ప్రత్తిపాటి పుల్లారావు

అక్షర విజేత చిలకలూరిపేట

స్వయం సహాయక సంఘాల ప్రొఫైలింగ్ ప్రక్రియను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టడం జరిగిందని, సదరు ప్రక్రియలో పేట పురపాలక సంఘం మెప్మా సిబ్బంది వెనుకబడి ఉండటం పట్ల శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజులలోగా ప్రొఫైలింగ్ ప్రక్రియను పూర్తి చేసి, పట్టణాన్ని ముందంజలో నిలపాలని ప్రత్తిపాటి ఆదేశించారు. ప్రొఫైలింగ్ ప్రక్రియకు సహకరించని రిసోర్స్ పర్సన్ లను విధుల నుండి తప్పించమని సూచించారు.పని చేయని సిబ్బంది పురపాలక సంఘంలో ఏ విభాగంలో ఉన్నా, అటువంటి వారి అవసరం తనకు లేదని మెప్మా సిబ్బందిని ఉద్దేశించి హెచ్చరించారు.ప్రత్తిపాటి పుల్లారావు నివాసంలో జరిగిన సమీక్షలో కమీషనర్ పి శ్రీ హరిబాబు, సీ.ఎం.ఎం. ఆరీఫా సుల్తానా, సి.ఓ లు మరియు జనసేన నియోజక వర్గ ఇన్చార్జి తోట రాజా రమేష్ , పట్టణ పార్టీ అద్యక్ష, కార్యదర్శులు సమద్ ఖాన్, మద్దుమాల రవి, అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సామాజిక విప్లవకారులు మహాత్మ జ్యోతిరావు పూలే..!!



అక్షర విజేత చిలకలూరిపేట

మహాత్మా జ్యోతి రావు పూలే 134వ వర్ధంతి ని పురస్కరించుకొని మర్రి చెన్నారెడ్డి మునిసిపల్ ప్రాధమిక పాఠశాల యందు విద్యార్థినీ విద్యార్థులు వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ మహాత్మా అని బిరుదు కల్గిన ఏకైక వ్యక్తి జ్యోతీ రావు పూలే అని అన్నారు.భారత దేశం లో విధ్య గురించి మాట్లాడుకోవాలంటే ముందు పూలే గురించి మాట్లాడుకుంటాం అని అన్నారు. మొట్టమొదటి భారత దేశ సామాజిక విప్లవ కారులు పూలె.విద్య ద్వారానే సామాజిక ప్రగతి అని నమ్మిన వ్యక్తీ వారి సతీమణి సావిత్రి భాయి పూలే కు విధ్య నేర్పించి భారత దేశం లో మొట్ట మొదటి బాలికా పాఠశాల స్థాపించి బాలిక విద్యను స్త్రీ విద్యను ప్రోత్సహించిన మహొన్నత వ్యక్తి .అంటరానితనాన్ని రూపుమా ప డానికి నిరంతరంపోరాడిన వ్యక్తీ పూలేఅని అన్నారు ఈ రోజు వారిని స్మరించు కోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఉపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు పేరెంట్స్ కమిటీ సభ్యులు విద్యార్థినీ విద్యార్థులు తల్లి దండ్రులు పాల్గొని వారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో ఆర్.వి.ఎస్.సి.వి.ఎస్. ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ప్రతిభ.



అక్షర విజేత చిలకలూరిపేట

ఈనెల 23 ,24, 25 తేదీలలో అనంతపురంలోని శ్రీ నేతాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 43వ అండర్- 17 అండర్ -19 బాల బాలికల రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు నిర్వహించారు. రాష్ట్రం నుండి బాల బాలికలు 12 జిల్లాలు పాల్గొనగా ఉమ్మడి గుంటూరు జిల్లా అనకాపల్లి పై రెండు సున్నా తేడాతో విజయం సాధించి ప్రధమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఆర్ వి ఎస్ సి వి ఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు గురువారం జరిగిన అభినందన సభలో చిలకలూరిపేట విద్యా సంఘం ప్రెసిడెంట్ తేళ్ళ సుబ్బారావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మైలవరపు శివానంద కుమార్ మరియు ప్రిన్సిపాల్ షేక్.గౌశల్ అజం అభినందించారు.రాష్ట్ర స్థాయి పోటీలలో తమ విద్యార్థులు ప్రధమ స్థానం సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు.గెలుపొందిన విద్యార్థులు జి.నాగ రామ్ చైతన్య ,డి.సాయి చరణ్, ఎం. మారుతి పవన్ కుమార్, షేక్ .గయాస్ ,సిహెచ్ .కోటేశ్వరరావు, స్కూల్ పి. ఈ.టి రజిని ఉపాధ్యాయుల పాల్గొని విద్యార్థులకు శు భాకాంక్షలు తెలియజేశారు.

## సప్తగిరి గ్రామీణ బ్యాంక్ ఇంచార్జ్ మేనేజర్ గా యం.రవి

రామసముద్రం: అక్షర విజేత నవంబర్ 28

మదనపల్లి రీజినల్ మేనేజర్ పి. ప్రకాష్ రత్నం బాబు ఆదేశాల మేరకు శాంతిపురంలో ఆఫీసర్ గా పనిచేస్తున్న యం.రవి ఆయనను రామసముద్రం మండలంలోని సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఇన్చార్జ్ మేనేజర్ గా విధులు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. గురువారం ఉదయం ఆయన బాధ్యతలు స్వీకరించి,బ్యాంకు సిబ్బందితో మాట్లాడుతూ ప్రజలకు బ్యాంకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నారని మేనేజర్ గారి పర్యవేక్షణలో రైతులకు డ్వాక్రా మహిళలకు లోన్లు ఇస్తున్నారని తెలియజేశారు.

# పేద ప్రజల మహాత్ముడు జ్యోతి రావు పూలే

### -చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ.



అక్షర విజేత చిలకలూరిపేట

దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం ద్వారా దేశ ప్రజలతో బాపూజీ మహాత్మా అని పిలిపించుకుంటే పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపడం కోసం, మహిళల విద్యాభివృద్ధి కోసం జీవితకాలం శ్రమించడం ద్వారా పేద ప్రజలతో మహాత్మా అని పిలిపించుకున్న ఘనత మహాత్మ జ్యోతిరావు పూలే కే దక్కుతుంది అని బీసీ నాయకులు కొండెబోయిన శ్రీనివాసరావు, ఎరిగళ్ళ రవి అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 133 వర్ధంతి కార్యక్రమాన్ని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అధ్యక్షతన ఘనంగా జరిగింది ఈ సందర్భంగా పూలే గారి చిత్రపటానికి కొండెబోయిన శ్రీనివాసరావు, ఎరిగళ్ళ రవి, ఉప్పాల బాబు వల్లెపు సుబ్బారావు, మందలపు కాళేశ్వర రావు ప్రత్తిపాటి తిరుపతయ్య లు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే భరత గడ్డపై జన్మించబట్టే ఈనాటికైనా బలహీనవర్గాల ప్రజల బ్రతుకుల్లో వెలుగులు విరజిమ్మబడుతున్నాయని అన్నారు. బలహీన వర్గాలు ఐక్యంగా ముందుకు సాగడమే పూలే గారికి మనమర్పించే నిజమైన ఘనమైన నివాళి అవుతుందని బలహీన వర్గాల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సభాధ్యక్షత వహించిన కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త రాధాకృష్ణ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గారి ఆశయాలను విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ కల్పించడం ద్వారా ఆచరణాత్మకం చేసిన నేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అయితే నేడు జాతీయ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కులగణన జరిగి తీరాలని పట్టుబట్టి పోరాడుతున్నారని అది సఫలీకృతమైతే పూలే కోరుకున్న బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధి సాధ్యమవుతుందని వారి కలలు నెరవేరుతాయని అన్నారు. నరేంద్ర మోడీ బీసీనని చెప్పుకుంటూ బీసీ కులగణన అడ్డుకోవటం బలహీన వర్గాలకు చేస్తున్న ద్రోహమేనని అన్నారు. బీసీలంతా ఐక్యంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల మీద పోరాడి కులగణన జరిపించ గలిగితే పూలే ఆత్మకు శాంతి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ నసురుద్దీన్ గుంటూరు జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జాస్తి నాగాంజనేయులు పల్నాడు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ పట్టణానికి చెందిన ప్రముఖ బీసీ నాయకులు కొండెబోయిన శ్రీనివాసరావు ఎరిగళ్ళ రవి ఉప్పాల బాబు ప్రత్తిపాటి తిరుపతయ్య వల్లెపు సుబ్బారావు మందలపు కాళేశ్వరరావు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్ పట్టణ భారత జాతీయ విద్యార్థి సంఘం అధ్యక్షుడు షేక్ బాషా ఎస్సీ నాయకులు పల్లె పోగురాజు అన్నలదాసు శతవర్ధన్ రావు యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ సుభాని ఇంటూరి వెంకటేష్ షేక్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం ఆక్యూపెన్సీ పెరిగే విధంగా పేషంట్లకు సేవలు అందించండి.







### -ఏరియా ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశంలో వైద్యులకు ప్రత్తిపాటి పుల్లారావు దిశా నిర్దేశం.

అక్షర విజేత చిలకలూరిపేట


100 పడకల ఆసుపత్రి చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజల కల అని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయంలో ఆసుపత్రిని సాధించి నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడం జరిగిందని శాసన సభ్యులు, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి సంఘం ఛైర్మన్ ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అయితే అనంతరం వచ్చిన ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడంతో,ఆసుపత్రి అభివృద్ధిలో పురోగతి లేకుండా పోయిందని తెలిపారు.పట్టణంలోని మద్ది నగర్ లో ఉన్న 100 పడకల ఏరియా ఆసుపత్రిలో గురువారం ఉదయం ఆసుపత్రి అభివృద్ధి సంఘం సభ్యులతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు ముందుగా పలువురు పేషంట్లతో ముఖాముఖి చర్చించారు.ఆసుపత్రి పనితీరు ఎలా ఉన్నదని వారినే నేరుగా అడిగి తెలుసుకున్నారు. పలువురు రోగులు ఆసుపత్రి పనితీరు పట్ల తమ సంతృప్తిని వ్యక్తం చేశారు.అనంతరం అభివృద్ధి సంఘం సభ్యులతో కలసి ఆసుపత్రి పనితీరును, ఆసుపత్రికి కావలసిన మౌలిక సదుపాయాల గురించి, సిబ్బంది కొరత గురించి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ కుమారిని అడిగి తెలుసుకున్నారు. సుమారు వివిధ విభాగాలలో 19 మంది సిబ్బంది కొరత ఉందని ఆమె తెలిపారు. అలాగే 9.30 కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన ప్రహరీ గోడ నిర్మాణం, జనరేటర్ కోనుగోలు వంటి కార్యక్రమం కాంట్రాక్టర్ మధ్యలోనే ఎందుకు ఆపారని ఏపీఎంసీడిసి అధికారులను ప్రత్తిపాటి పుల్లారావు అడిగి తెలుసుకున్నారు. తక్షణమే సదరు పనులను ప్రారంభించాలని, లేదంటే కాంట్రాక్టర్ ను మార్చి మరెవరికైనా పనులు అప్పగించి పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రికి కావలసిన ఎక్విప్ మెంట్ వివరాలను లిఖిత పూర్వకంగా అందిస్తే, వైద్య ఆరోగ్య శాఖా ఉన్నతాధికారులతో చర్చించి మంజూరు చేయిస్తానని తెలిపారు. సిబ్బంది పనితీరును మరింత మెరుగుపర్చుకుని సేవలు అందిస్తే 100 పడకలు అక్యుపెన్సీ సాధించవచ్చునని,ఆ దిశగా ఆసుపత్రి సిబ్బంది పని చేయాలని వైద్యులకు దిశా నిర్దేశం చేశారు.సమావేశంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్ మరియు అభివృద్ధి సంఘం సభ్యులు మున్సిపల్ కమిషనర్ పి హరిబాబు,ముప్పాళ్ళ హనుమంతరావు, షేక్ షాబీరా బేగం, వట్టిప్రోలు శ్రావణి తదితరులు పాల్గొనడం జరిగింది.

# గల్ఫ్ జాబ్ ఫ్రాడ్స్"పై అవగాహన కార్యక్రమం..













### -పశ్చిమగోదావరి జిల్లా పోలీసు కార్యాలయం, భీమవరం....

### -విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖచే నిర్వహించబడుతున్న " ప్రొటెక్టర్ ఆఫ్ ఇమిగ్రేంట్స్ " హైదరాబాద్ మరియు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ఐపీఎస్., ఆధ్వర్యంలో గల్ఫ్ జాబ్ ఫ్రాడ్స్"పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన జిల్లా పోలీసు అధికారులు...

అక్షరవిజేత,భీమవరం:

గురువారం నాడు స్థానిక విష్ణు కళాశాల నందు ప్రజలకు మరియు విద్యార్థులకు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ఐపీఎస్., ఆధ్వర్యంలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖచే నిర్వహించబడుతున్న "ప్రొటె క్టర్ ఆఫ్ ఇమిగ్రేంట్స్, హైదరా బాద్" వారి నేతృత్వం లో "విదే శీ ఉపాధి అవకాశాలు మరి యు మోసాలు" అనే అం శంపై అవగాహన కార్యక్రమం నిర్వ హించడం జరిగింది.ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ విదేశీ వ్యవ హారాల మంత్రిత్వ శాఖచే నిర్వహించ బడుతున్న " ప్రొటె క్టర్ ఆఫ్ ఇమిగ్రేంట్స్ హైదరా బాద్" వారి ప్రోద్బలంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం నిర్వహించడం ఎంతో ఉపయోగకరం మరియు అభి నందనీయం అని కొనియాడారు. విద్యా, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోసం జిల్లా లోని వివిధ వర్గాల ప్రజలు ఎక్కు వుగా గల్ఫ్ దేశాలకు వెళ్ళడం జరుగుతుందని.ప్రజల అవగా హన రాహిత్యం వలన మధ్య వర్తుల చేతుల్లో మోసపోవడం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి అవగాహన కార్యక్ర మాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని తెలియ జేశారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ దేశాల కు వెళ్లాలనుకునే ప్రజలు మరి యు విద్యార్థులు ప్రభుత్వం చే గుర్తింపు పొందిన సంస్థలు/వ్యక్తుల ఆధ్వర్యంలో చట్టప రమైన ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ ద్వారా మాత్రమే విదేశీయానం చేయాలనీ తెలియజేసారు. నకిలీ ఏజెంట్లు/ సంస్థల ప్రతిని ధుల గురుంచి ఏదైనా సమా చారం వుంటే వెంటనే పోలీసు అధికారులకు సమాచారం అం దిస్తే,సదరు వ్యక్తులు/సంస్థల ప్రతినిధులపై చట్ట ప్రకారం తీవ్ర మైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియ జేశారు.ప్రొటెక్టర్ ఆఫ్ ఇమి గ్రేంట్స్ హైదరాబాద్" ప్రతినిధి ఎం. రవికుమార్ మాట్లా డుతూ ఎవరైనా నకిలీ ఏజెం ట్లు/ సంస్థల ప్రతినిధుల చేతు ల్లో మోసపోతే తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్ 1800113090 లేదా 011- 26885021 కి కాల్ చేసి అత్యవసర సహా యం మరియు ఇతర సంబం ధిత వివరాలు తెలుసుకో వచ్చని తెలిపారు.ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ఐపీఎస్.తో పాటు ప్రొటెక్టర్ ఆఫ్ ఇమిగ్రేం ట్స్ హైదరాబాద్" సంస్థ ప్రతిని ధులు ఎం.రవి కుమార్ జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు భీమవరం సబ్ డివిజన్ డిఎస్పీ రావూరి గణేష్ జయసూర్య ఇతర పోలీసు అధికారులు, విష్ణు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లిమహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి...

అక్షరవిజేత,భీమవరం :

మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గాదిరాజు రంగరాజు అన్నారు. జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా సర్వోదయ మండలి అధ్వర్యంలో భీమవరం వెంకట్రామ థియేటర్ ప్రాంగణంలో నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్ కే చాన్ భాషా, కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ వెనుకబడిన కులాలు అగ్ర వర్ణాల చేతులలో నలిగిపోతున్న తరుణంలో పూలే ఒక ఆశాజ్యోతిలా వచ్చి వారి పడుతున్న కష్టాలను తన కష్టాలుగా భావించి ఎన్నో ఉద్యమాలు చేసి అగ్రవర్ణాల చేతుల నుండి నుండి అణగారిన వర్గాలను రక్షించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి మల్లుల సీతారామ ప్రసాద్, చైతన్య భారతి నాటక పరిషత్ సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారని, సామాజిక



సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు దుర్గాప్రసాద్, పులపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్స్ పై ప్రజలకు నమ్మకం కలగాలి...అప్పుడే మంచి ఫలితాలు వస్తాయి.

**-మధ్యాహ్నం నుండి స్పెషలిస్టులు హాస్పిటల్లో ఉండుట లేదని ఒక్క ఫిర్యాదు అందకూడదు....**

**-జిల్లాలో 64 ప్రభుత్వ హాస్పిటల్లో ప్రత్యేక అధికారులు నియామకం....**

**-క్రింద స్థాయి ఉద్యోగి నుండి స్పెషలిస్టు డాక్టరు వరకు రోజుకి మూడు సార్లు యఫ్.ఆర్.ఎస్ అటెండెన్స్ తప్పక వెయ్యాలి....**

**-జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి...**

అక్షరవిజేత,భీమవరం:

జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్లో మధ్యాహ్నం నుండి స్పెషలిస్టులు రావడం లేదని ఎక్కువ ఫిర్యాదులు అందుతున్నాయని, రేపటి నుండి ఫిర్యాదులకు స్వస్తి పలికేలా స్నేహపూరిత వైద్య సేవలను అందించి, పేషంట్లను అక్కున చేర్చుకోవాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో ఆర్డీవోలు, జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్స్ సూపర్డెంట్లు, స్పెషలిస్టులు, వైద్యాధికారులతో జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి తో కలిసి సంయుక్తంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్ లో మధ్యాహ్నం పూట స్పెషలిస్టులు రావడం లేదని ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం ప్రధాన ఉద్దేశం అన్నారు. జిల్లాలో 34 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,18 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 4 ఏరియా హాస్పిటల్సు, 3 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు,1 జిల్లా హాస్పటల్ కు మొత్తం 64 మంది ప్రత్యేక అధికారులను ఆసుపత్రుల పర్యవేక్షణ నిమిత్తం నియమించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక అధికారులు ప్రతిరోజు ఆయా హాస్పిటల్ లో పనితీరు, డెలివరీలు, అవుట్, ఇన్ పేషంట్లకు అందుతున్న వైద్య సేవలు మరియు హాస్పిటల్స్ మంచి పురోగతి సాధించుటకు తీసుకోవాల్సిన అంశాలను పూర్తి అధ్యయనం చేసి, సాయంత్రానికల్లా జిల్లా కార్యాలయానికి పూర్తి నివేదిక అందజేయాలని ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. నిరుపేదలకు, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ హాస్పిటల్స్ ను వైద్యఆలయాలుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ ఆలోచన, ఆశయం అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉదయం 9:00 గం.లు నుండి సాయంత్రం 4:00 గం.లు వరకు, అర్బన్ హెల్త్ సెంటర్లు ఉదయం 9:00 గం.లు నుండి సాయంత్రం 5:00 గం.లు వరకు,జిల్లా హాస్పటల్, ఏరియా హాస్పిటల్సు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మూడు షిఫ్టులు ప్రకారం 24 గంటలు మనస్సు పెట్టి పని చేయాలని ఆదేశించారు. క్రింద స్థాయి ఉద్యోగి నుండి స్పెషలిస్టు డాక్టరు వరకు రోజుకి మూడు సార్లు యఫ్ఆర్యస్ అటెండెన్స్ తప్పక వెయ్యాలని, మూడు పూటలు అటెండెన్స్ ను జిల్లా కార్యాలయం నుండి పరిశీలన చేస్తామన్నారు. ఆచంట, పెనుగొండ మండలాలలో లక్ష్య సాధనలో వెనుకబడి పోయారని, లక్ష్యసాధనకు కలిసికట్టుగా పనిచేసి మంచి పురోగతి సాధించాలన్నారు. అనారోగ్య కారణాలతో ప్రవేటు వైద్యంతో నిరుపేదలు అప్పులు చేసి ఆర్థికంగా చితికి



పోకుండా ఉండాలంటే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు బాగుంటేనే సాధ్యమన్నారు. హాస్పిటల్స్ లో స్నేహ పూర్వకమైన వైద్య సేవలు అందించి నట్లయితే పేషెంట్ల సంఖ్య పెరుగు తుందన్నారు.డెలివరీ కేసులను ముందుగానే గుర్తించి నట్లయితే అన్ని కేసులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తాయన్నారు. హాస్పిటల్ అభివృద్ధి సంఘం నిధుల నుంచి హాస్పిటల్ కావలసిన ఎక్విప్మెంటు, వైద్య పరికరాలు కొనుగోలు చేసుకోవాలని అన్నారు.వైద్యాధికారులు, సిబ్బంది స్థానికంగా నివాసం ఉండాలని అప్పుడే ప్రజలకు మన వైద్యసేవలు పట్ల నమ్మకం కలిగి పేషెంట్ల సంఖ్య పెరుగుతుందని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహు ల్ కుమార్ రెడ్డి,జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటే శ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి. మహేశ్వర రావు, జిల్లా ఐసిడియస్ అధి కారి బి. సుజాతా రాణి,డియ ల్డివో వై.దోసిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తరహాలో శ్రీశైల క్షేత్రం అభివృద్ధి

**-మాస్టర్ ప్లాన్ కు అవసరమయ్యే నివేదికలు ఇవ్వండి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

అక్షరవిజేత, శ్రీశైలం :

తిరుమల క్షేత్ర తరహాలోనే శ్రీశైల మహా క్షేత్రాన్ని కూడా అభివృద్ధి చేసేందుకు సమగ్ర వివరాలతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో శ్రీశైల మహా క్షేత్ర అభివృద్ధిపై జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకరంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్న నేపథ్యంలో శ్రీశైలం మహా క్షేత్రాన్ని తిరుమల స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించి నివేదికలు పంపాలని గత సోమవారం ఉప ముఖ్యమంత్రి అధ్యక్షతన దేవాదాయ, పర్యాటక, ఆర్ అండ్ బీ మంత్రుల కమిటీ సమావేశంలో నిర్దేశించారన్నారు. ఈ మేరకు జిల్లాలో శ్రీశైల మహా క్షేత్ర అభివృద్ధికి సంబంధించి సమగ్ర కార్యాచరణ ప్రణాళికకు అవసరమయ్యే నివేదికలను శుక్రవారం సాయంత్రంలోగా అందజేయాలని దేవాదాయ, అటవీ, సర్వే అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాబోయే రెండు సంవత్సరాలలో శ్రీశైలం క్షేత్రాన్ని తిరుమల క్షేత్ర తరహాలో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని సంబంధిత అధికారులు సానుకూల దృక్పథంతో నివేదికలు తయారు చేసి ఇస్తే మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు.



గతంలో దేవాదాయ, అటవీ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన సర్వే నివేదికలను కూడా పొందుపరచాలని సర్వే అండ్ ల్యాండ్స్ ఏడి ఆదేశించారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన అటవీ విస్తీర్ణం, అటవీ సరిహద్దుల సర్వే, గజిట్ నోటిఫికేషన్, నందికొట్కూరు రిజర్వ్ ఫారెస్ట్, వన్యప్రాణుల నిషేధిత భూములు సంబంధిత వివరాలతో నివేదికలు అందజేయాలని డిఎఫ్ఓ ను కలెక్టర్ ఆదేశించారు.శ్రీశైల దేవస్థానం ఆధీనంలో ఉన్న భూములు, అటవీ సరిహద్దుల నుండి రక్షణ గోడలు, తిరుమల తరహాలో శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి సంబంధించిన నివేదికలను అందజేయాలని శ్రీశైలం దేవస్థానం ఈవో చంద్రశేఖర్ ఆజాద్ ను కలెక్టర్ ఆదేశించారు. శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి గతంలో మంత్రుల కమిటీ సూచించిన అంశాలు, తయారు చేసిన నివేదికలను కూడా అందచేయాలన్నారు. సున్నిపెంట నుండి శ్రీశైలం వరకు 2.5 కిలోమీటర్ల ఐకానిక్ బ్రిడ్జి ఏర్పాటు ప్రతిపాదనలు, రహదారి విస్తరణ సంబంధించిన పనులు కూడా మాస్టర్ ప్లాన్ నివేదికలో పొందుపరుస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, శ్రీశైలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, ఆత్మకూరు డిఎఫ్ఓ సాయిబాబా, ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, సర్వే ల్యాండ్ ఏడి జయరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాను ప్రత్యేక స్థానంలో నిలిపేలా విజన్ 2047 డాక్యుమెంట్ రూపకల్పన ఉండాలి



**-జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారుల కు ఆదేశాలు జారీ...**

అక్షరవిజేత,భీమవరం:

గురువారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై విజన్-2047 డాక్యుమెంట్ రూపకల్పన, జిల్లాలో అమలవుతున్న కార్యక్రమాల ప్రగతి, రాష్ట్ర



స్థాయిలో చర్చించాల్సిన, ఫ్లాగ్ చేయాల్సిన అంశాలు, గత ఆగస్టు 5న అమరావతిలో జరిగిన జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు, ఇప్పటి వరకు జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఈ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లా డాక్యుమెంట్ కు ప్రత్యేక స్థానం ఉండేలా అన్ని అంశాలపై పకడ్బందీగా డాక్యుమెంట్ ను రూపొందించాలన్నారు. ఇప్పటికే తయారుచేసిన డ్రాఫ్ట్ డాక్యుమెంట్లను సంబంధిత శాఖ అధికారులు ఒకటికి, రెండుసార్లు పరిశీలించి లోటుపాట్లను సరిచేయాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో చేపట్టిన రహదారుల గుంతలు పూడ్చివేత, పంచాయతీరాజ్ శాఖలో చేపట్టిన వివిధ భవన నిర్మాణ పనులు, పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన రోడ్ల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఎస్ టి పి ప్లాట్ లు, డంపింగ్ యార్డ్ లు నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావే శంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎం మోహన్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా రెవెన్యూ అధికారిని కలిసిన మానవతా రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ



అక్షర విజేత, దేవరపల్లి

దేవరపల్లి: దేవరపల్లి మండలానికి చెందిన రాష్ట్ర మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు మరియు మానవతా సభ్యులు రాజమహేంద్రవరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి టి . సీతారామ మూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి పూల కుండీ అందించి మానవతా కండువా తో సత్కరించి మానవత డైరీ అందించినారు. మరియు గతంలో గోపాలపురం నియోజకవర్గంలో గోపాలపురంలో మరియు నల్లజర్ల లో మానవత శాంతి రథాలు (కైలాస రథాలు) మరియు బాడీ ఫ్రీజర్లలు పెట్టుకునేందుకు ప్రభుత్వ స్థలం కేటాయించమని జిల్లా కలెక్టర్ ని కోరినాము మరియు సంబంధిత ఫైల్ పరిశీలించి ప్రభుత్వ స్థలం కేటాయించవలసింది కోరారు.. ఈ సందర్భంగా డిఆర్ఓ సీతారామ్మూర్తి పరిశీలించి ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తామని తెలియజేశారు. మరియు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అభినందనలు తెలిపారు. మానవత సేవా కార్యక్రమాలకు తన సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మానవతా సభ్యులు కె. పానయ్య చౌదరి, విజయభాస్కర్ తదితరు లు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గ్రంధి...



అక్షరవిజేత,భీమవరం:

కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మను ప్రభుత్వ మాజీ విప్, మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ గురువారం పరామర్శించారు. కేంద్ర మంత్రి తండ్రి సూర్యనారాయణ రాజు ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సూర్యనారాయణ రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి బాటలో శ్రీనివాస వర్మ క్రమశిక్షణతో నడుచుకుని అటు పార్టీలోను, ఇటు ప్రజల్లోనూ ప్రజాదరణ తెచ్చుకున్నారని అన్నారు. నేడు శ్రీనివాస వర్మ కేంద్ర మంత్రిగా నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసి తండ్రి ఆశయాలను నెరవేరుస్తారు అనడంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస వర్మ కుటుంబానికి గ్రంధి శ్రీనివాస్ తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. గ్రంధి శ్రీనివాస్ వెంట ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, తోట భోగయ్య, మాదిరెడ్డి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## డిసెంబర్ 9 నుండి 14 వరకు ఎస్ ఆర్ కె ఆర్ సి ఎస్ ఇ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఎఫ్ డి పి...



అక్షరవిజేత,భీమవరం:

డిసెంబర్ 9 నుండి 14 వరకు భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల5 కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆన్లైన్ ఎఫ్ డి పి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె వి మురళీకృష్ణమరాజు చెప్పారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కన్వీనర్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ బి హెచ్ వి ఎస్ రామకృష్ణమరాజు మాట్లాడుతూ ఏఐసిటిఈ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ (ఏ టి ఏ ఎల్) అకాడమీ ప్రారంభించిన కార్యక్రమాల్లో భాగంగా ఆన్లైన్లో " ఎంపవరింగ్ ఎడ్యుకేటర్స్ : ఫర్ ఫ్యాకల్టీ ఎక్సలెన్స్" పేరిట ఆరు రోజులపాటు ఆన్లైన్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రధానంగా ఈ ఆన్లైన్ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొని నూతన సాంకేతికతను అధ్యయనం చేయాలని ఆయన కోరారు .ప్రధానంగా జనరేటివ్ ఏఐలో నూతన సాంకేతికతను ఆరు రోజులపాటు నిపుణుల సూచనలు సలహాలతో నూతన అంశాలు అందించటం జరుగుతుందని వివరించారు. కార్యక్రమానికి కోఆర్డినేటర్స్ గా డాక్టర్ ఎన్ కె కామేశ్వరరావు, డాక్టర్ శివ శంకర్ రెడ్డి వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దేశ ప్రజల హక్కులను అణచివేసే ఎన్డీఏ కూటమి నాయకులు రాజీనామా చేయాలి

అక్షర విజేత మంత్రాలయం.



దేశ ప్రజల హక్కులను అణచివేసే ఎన్డీఏ కూటమి నాయకులు రాజీనామా చేయాలని కాంగ్రెస్ కమిటీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే జిలాని డిమాండ్ చేశారు అంతేకాక కే జిలాని మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి నాయకులు ఆదిత్య బలముతో రాజ్యాంగానికి విరుద్ధముగా హద్దులు మీ రీ పూర్వ లిఖిత రాజ్యాంగము నిర్ధారించిన దేశ ప్రజల సమైక్య హక్కులను మరియు ప్రభుత్వ ఆస్తులను హాని కలిగించే కొత్త చట్టాలను రూపొందిం చి దేశ ప్రజల మర్యాదపూర్వకమైన సొత్తు ప్రభుత్వ రంగ సంస్థలు కొన్ని ప్రైవేటు పెట్టుబడిదారులకు తాకట్టు పెట్టి దేశ ప్రజలకు తీరని నమ్మక ద్రోహం చేసిన మత కిటుకుల మారి అరాచక అయోగ్యుడు అధర్మాకర్త నరేంద్ర మోడీ పాలన తీరుపై సుప్రీంకోర్టు సుమోటుగా కేసు నమోదు చేసుకుని న్యాయ విచారణ చేపట్టి చర్యలు తీసుకొని మోడీ టీమును కఠినముగా శిక్షించాలని కాంగ్రెస్ కమిటీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే జిలాని డిమాండ్ చేశారు లేనిపక్షంలో అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశ ప్రజల హక్కులను పొందేందుకు కలిసివచ్చే మేధావులను ప్రజలందరినీ కలుపుకొని సంఘటిత పోరాటాలకు సిద్ధముగా కంకణబద్ధులు కావలసి వస్తుందని కాంగ్రెస్ కమిటీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే జిలాని కొనియాడారు.

## అనంత శ్రీ విధు శేఖర భారతీ మహాస్వామి ఆశీసులు స్వీకరించిన యనమల దంపతులు..



అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా ,తుని నియోజకవర్గం,తుని మండలం కుమ్మరిలోవ తపోవనంలో శ్రీ శృంగేరి జగద్గురు శంకరాచార్య మహా సంస్థాన ఉత్తరాధికారులు అనంత శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి సందర్శించారు. తపోవనం పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో భారతీ స్వామీకి మంగళవాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు.ఈకార్యక్రమానికి విచ్చేసిన శాసనమండలిలో అధికార పక్ష నేత యనమల రామకృష్ణుడికి తపోవనం నిర్వాహకులు స్వాగతం పలికారు.అనంతరం భారతీ స్వామి రాజరాజేశ్వరి మాతకు విశేష పూజలు గావించారు.యనమల రామకృష్ణుడు విజయలక్ష్మి దంపతులు భారతీ స్వామి ఆశ్శీసులు పొందారు.జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## వాహనాలు తనిఖీ ఎస్సై వెంకటసుబ్బయ్య రామసముద్రం

అక్షర విజేత నవంబర్ 28

వాహనాలు తనిఖీ నిర్వచనంలో వెంకటసుబ్బయ్య గురువారం ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంపకూరు పంచాయతీ కేంద్రంలో వాహనాలు తనిఖీరాణించారు రికార్డులు లేని వాహనాలను సీజ్ చేసినట్లు అలాగే ద్విచక్ర వాహనం దారులు తప్పనిసరిగా ఎలిమెంటు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని ఆయనే తెలియజేశాడు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వెంకట సాయిబాబా వారి మందిరంలోకార్తీక మాసం ఆఖరికార్తీక దీపోత్సవం...

## ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ మల్లినీడి తిరుమల రావు (బాబీ)...



అక్షరవిజేత,భీమవరం:

భీమవరం హౌసింగ్ బోర్డు కాల నీ లోని శ్రీ వెంకట సాయిబాబా వారి మందిరంలో కార్తీక మాసం ఆఖరి గురువారం సందర్భంగా కార్తీక దీపోత్సవం నిర్వహించారు. మందిర చైర్మన్ మల్లినీడి తిరుమల రావు (బాబీ) దీపోత్సవాన్ని ప్రారంభించారు.

## కొవ్వలి ఫౌండేషన్ సేవలు అభినందనీయం అధికారి కొండ బాబు...




అక్షరవిజేత,నరసాపురం :

నర్సాపురం పట్టణం 7వ వార్డులో కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొవ్వలి ఫౌండే షన్ చైర్మన్. తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కొవ్వలి యతిరాజ రామ్మోహ న్నాయుడు ప్రతి నెల రోగులకు అందిస్తున్న మందులను, నిత్యాసర నరుకులను అంది స్తున్నారు. ఈరోజు నాయుడు అభిమని అధికారి కొండబాబు చేతుల మీదుగా గ్రంది కనక దుర్గా ప్రసాద్ (జెట్టిపాలెం) వారికి మందులు అందించారు ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ఉండాల న్నారు. ఎన్నో ఏళ్ల నుంచి కొవ్వలి నాయుడు ఆయన సంపాదనలో ఎక్కువ మొత్తా న్ని ఆపదలో ఉన్న పేదలకు, ఆయనను ఆశ్రయించిన అనా ధలకు వినియోగిస్తూ ఆదుకో వడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో కూడా కొవ్వలి నాయుడు మరింత సేవలు అందిస్తూ అందరి ఆదరాభి మానాలు పొందాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో కొవ్వ లి ఫాలోవర్స్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్స్ పై ప్రజలకు నమ్మకం కలగాలి...

# అప్పుడే మంచి ఫలితాలు వస్తాయి...







**-మధ్యాహ్నం నుండి స్పెషలిస్టులు హాస్పిటల్లో ఉండుట లేదని ఒక్క ఫిర్యాదు అందకూడదు..**

**-జిల్లాలో 64 ప్రభుత్వ హాస్పిటల్లో ప్రత్యేక అధికారులు నియామకం...**

**-క్రింద స్థాయి ఉద్యోగి నుండి స్పెషలిస్టు డాక్టరు వరకు రోజుకి మూడు సార్లు యఫ్.ఆర్.ఎస్ అటెండెన్స్ తప్పక వెయ్యాలి..**

**-జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి..**

అక్షరవిజేత,భీమవరం:

జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్లో మధ్యాహ్నం నుండి స్పెషలిస్టులు రావడం లేదని ఎక్కువ ఫిర్యాదులు అందుతున్నాయని, రేపటి నుండి ఫిర్యాదులకు స్వస్తి పలికేలా స్నేహపూరిత వైద్య సేవలను అందించి, పేషంట్లను అక్కున చేర్చుకోవాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో ఆర్డీవోలు, జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్స్ సూపర్డెంట్లు, స్పెషలిస్టులు, వైద్యాధికారులతో జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి తో కలిసి సంయుక్తంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్ లో మధ్యాహ్నం పూట స్పెషలిస్టులు రావడం లేదని ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం ప్రధాన ఉద్దేశం అన్నారు. జిల్లాలో 34 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,18 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 4 ఏరియా హాస్పిటల్సు, 3 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు,1 జిల్లా హాస్పటల్ కు మొత్తం 64 మంది ప్రత్యేక అధికారులను ఆసుపత్రుల పర్యవేక్షణ నిమిత్తం నియమించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక అధికారులు ప్రతిరోజు ఆయా హాస్పిటల్ లో పనితీరు, డెలివరీలు, అవుట్, ఇన్ పేషంట్లకు అందుతున్న వైద్య సేవలు మరియు హాస్పిటల్స్ మంచి పురోగతి సాధించుటకు తీసుకోవాల్సిన అంశాలను పూర్తి అధ్యయనం చేసి, సాయంత్రానికల్లా జిల్లా కార్యాలయానికి పూర్తి నివేదిక అందజేయాలని ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. నిరుపేదలకు, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ హాస్పిటల్స్ ను వైద్యఆలయాలుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ ఆలోచన, ఆశయం అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉదయం 9:00 గం.లు నుండి సాయంత్రం 4:00 గం.లు వరకు, అర్బన్ హెల్త్ సెంటర్లు ఉదయం 9:00 గం.లు నుండి సాయంత్రం 5:00 గం.లు వరకు,జిల్లా హాస్పటల్, ఏరియా హాస్పిటల్సు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మూడు షిఫ్టులు ప్రకారం 24 గంటలు మనస్సు పెట్టి పని చేయాలని ఆదేశించారు. క్రింద స్థాయి ఉద్యోగి నుండి స్పెషలిస్టు డాక్టరు వరకు రోజుకి మూడు సార్లు యఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తప్పక వెయ్యాలని, మూడు పూటలు అటెండెన్స్ ను జిల్లా కార్యాలయం నుండి పరిశీలన చేస్తామన్నారు. ఆచంట, పెనుగొండ మండలాలలో లక్ష్య సాధనలో వెనుకబడి పోయారని, లక్ష్యసాధనకు కలిసికట్టుగా పనిచేసి మంచి పురోగతి సాధించాలన్నారు. అనారోగ్య కారణాలతో ప్రవేటు వైద్యంతో నిరుపేదలు అప్పులు చేసి ఆర్థికంగా చితికి పోకుండా ఉండాలంటే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు బాగుంటేనే సాధ్యమన్నారు. హాస్పిటల్స్ లో స్నేహ పూర్వకమైన వైద్య సేవలు అందించి నట్లయితే పేషెంట్ల సంఖ్య పెరుగు తుందన్నారు.డెలివరీ కేసులను ముందుగానే గుర్తించి నట్లయితే అన్ని కేసులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తాయన్నారు. హాస్పిటల్ అభివృద్ధి సంఘం నిధుల నుంచి హాస్పిటల్ కావలసిన ఎక్విప్మెంటు, వైద్య పరికరాలు కొనుగోలు చేసుకోవాలని అన్నారు.వైద్యాధికారులు, సిబ్బంది స్థానికంగా నివాసం ఉండాలని అప్పుడే ప్రజలకు మన వైద్యసేవలు పట్ల నమ్మకం కలిగి పేషెంట్ల సంఖ్య పెరుగుతుందని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి,జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి. మహేశ్వర రావు, జిల్లా ఐసిడియస్ అధికారి బి. సుజాతా రాణి,డియల్డివో వై.దోసిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఓం అం అః రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు...





అక్షరవిజేత,భీమవరం :

మర్యాదలకు ఆతిథ్యంమంటే భీమవరమేనని, అటువంటి భీమవరంలో ఎన్నో రుచులతో ఓం అం అః నూతన రెస్టారెంట్ ప్రారంభించడం అభినందనీయమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు, భీమవరం పద్మాలయ థియేటర్ రోడ్డులోని కోదండ రామాలయం వద్ద నూతన ఓం అం అః రెస్టారెంట్ ను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ప్రజలకు రుచికరమైన భోజనాలను అందించాలని అన్నారు. నిర్వాహకులు జి వాసు వర్మ, యు మోహిత్ వర్మ మాట్లాడుతూ మా రెస్టారెంట్ లో రుచికరమైన అన్ని రకాల వెజ్ అండ్ నాన్ వేజ్ బిర్యానీలు లభిస్తాయని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, పొత్తూరి బాపిరాజు, టౌన్ హల్ అధ్యక్షులు కోళ్ల రామచంద్ర రావు, గాదిరాజు తాతారాజు, ఇందుకూరి రామలింగరాజు, అల్లూరి శ్రీధర్ రాజు, యాడ్లపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత కాలువగా యనమదుర్రు కాలువకు నివారణ చర్యలు..

**-సాగి రామకృష్ణంరాజు ఇంజనీ రింగ్ కళాశాల సివిల్ ఇంజనీ రింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పెనుపోతుల రాజు...**


అక్షరవిజేత,భీమవరం:

ఎప్పుడు రసాయన నీటి కాలుష్యాలతో ప్రమాదంగా ఉండే యనమదుర్రు మురుగు డ్రెయిన్ గత కొన్ని రోజులుగా ఏ విధమైన కాలుష్యం మరియు దుర్వాసన లేనిదానిగా తలపిస్తుంది దీనికి ప్రధాన కారణం ఎగువనున్న పరిశ్రమలు ఎన్నో కరోనా సమయంలో మూతపడడం. పేపరు మరియు ఆక్వా రంగానికి చెందిన ఎన్నో పరిశ్రమలు వాటి వ్యర్థాలు యనమదుర్రు డ్రెయిన్ ను ఎన్నో ఏళ్లుగా కలుషితం చేస్తూ ఉండేవి. తాజాగా ఆ పరిశ్రమలు మూతపడడంతో యనమ దుర్రుకు కొత్త నీటి ప్రవాహంతో ఒక మంచి నీటి కాల్వను తలపించేలా ఉండడం భీమవరం పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో ఆహ్లాదాన్ని కలగజేస్తున్నది. గత కొన్ని రోజులుగా యనమదుర్రులు ఎర్ర కమలలు వికసించడం నీటి స్వచ్ఛతను చాటు తుంది. భారతదేశం మరియు ఐరోపా సంయుక్తంగా కలిసి చేస్తున్న స్ప్రింగ్ ప్రాజెక్ట్ భాగంగా యనమదుర్రులో నీటి పరీక్షలు చేయగా 2020 తో పోల్చుకుంటే



ఇప్పుడు మత్స్య సంపదకు సరిపడే విధంగా మెరైన్ వాటర్ క్వాలిటీ ఇండెక్స్ ఉందని, ఈ నీటిని రానున్న రోజుల్లో మరింత స్వచ్ఛమైన నీరుగా ఉద్భవించి సాగునీటి సమస్యలను తీర్చగలిగే సామర్థ్యాన్ని పొందుతుందని సాగి రామకృష్ణంరాజు ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పెనుపోతుల రాజు తెలిపారు.





# డ్వాక్రా సంఘాలకు మరింత లబ్ధి

## - చేకూరేలా కూటమి ప్రభుత్వం చర్యలు : మున్సిపల్ కమిషనర్ పతి శ్రీ హరిబాబు

అక్షర విజేత చిలకలూరిపేట

డ్వాక్రా సంఘాలకు మరింత లబ్ధిచేకూరేలా..కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ పతి శ్రీ హరిబాబు పేర్కొన్నారు,పురపాలక సంఘ పరిధిలోని మెప్మా విభాగం ద్వారా స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా గ్రూపులు) సభ్యులకు జీవనోపాదులు, ప్రభుత్వ పథకాల ద్వారా ఎక్కువ లబ్ధి చేకూర్చాలని సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎస్ హెచ్ జి ప్రొఫైలింగ్ యాప్ ను రూపొందించటం జరిగిందని. ఈ యాప్ ద్వారా డ్వాక్రా సంఘ సభ్యుల వాస్తవ వివరాలను సేకరించి ఆన్లైన్ చేయుచున్నారు. కావున పట్టణ పరిధిలోని ఎస్ హెచ్ జి సభ్యులందరూ మీ యొక్క గ్రూపు వివరాలు మరియు వ్యక్తిగత వివరాలను ఆర్పిలకు అందజేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ పతి శ్రీ హరి బాబు తెలిపారు. దీనిలో ఎటువంటి అపోహాలకు తావు లేదు. సంఘ సభ్యురాలు యొక్క వ్యక్తిగత వివరాలు సేకరించడం ద్వారా వారికి ఎటువంటి నైపుణ్య శిక్షణలు అవసరము అనేది గుర్తించి వారికి జీవనోపాదులు కల్పించుట మరియు వారి ఆర్థిక స్థితి మెరుగుపరచుటకై, ప్రతి మహిళ సొంత వ్యాపారాలు పెట్టుకునేందుకు ప్రోత్సహించడం జరుగుతుంది. కావున డ్వాక్రా గ్రూపు లోని అందరు సభ్యులు తప్పనిసరిగా ఆన్లైన్ నందు నమోదు చేయించుకోవలెననీ ఈ కార్యక్రమం ఈ నెల నవంబర్ 13తారీఖు నుండి జరుగుతున్నది. ఇప్పటివరకూ ఆన్లైన్ చేయించుకొనని సంఘ సభ్యులు ఎవరైనా ఉన్నట్లయితే వారందరూ ఈ నెల నవంబర్ 30 వ తారీకు లోపల మీ ఏరియా ఆర్పీ ల ద్వారా ఎస్ హెచ్ జి ప్రొఫైలింగ్ యాప్ నందు ఆన్లైన్ చేయించుకొని ప్రభుత్వ పథకాల లబ్దిని పొందగలరను సూచనలు చేశారు ,సభ్యులకుముఖ్య



గమనిక...తగు సమాచారం కొరకు వెంటనే మీ పరిధిలోని ఆర్పీలను, సీ.ఓ లను మరియు పురపాలక సంఘంలోని మెప్మా విభాగమునందు సంప్రదించాలని కమిషనర్ తెలిపారు..

# పాలకొల్లుఘనంగా అమ్మ పిలుస్తోంది రా' వన భోజనాల కార్యక్రమం...



అక్షరవిజేత,పాలకొల్లు:

పాలకొల్లు బంగారుబావి చెరు వుగట్టు వేంచేసియున్న పూడ మ్మ అమ్మవారి ఆలయం వద్ద బుధవారం అమ్మ పిలుస్తోంది రావనభోజనాల కార్యక్రమం ఘనంగా జరిగింది. మారమ్మ వారికి, తులకు, ఉసిరి చెట్లకు కర్నేన గౌరరాయుడు రోజార మణి దంపతులు, కనెనుర్ల పూడి చిన్న సత్య దంపతులు ప్రత్యక పూజలు నిర్వహిం చారు. శంకరాపు శ్రేవు, అయ్యుత రావు తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొ న్నారు. రాజకీయ నేతలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆంధ్రాలో లోక్ జనశక్తి పార్టీ జెండా రెప రెపలాడెందుకు పాటుపడుదాం.





## - మంగళగిరిలో 24వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.
## - పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతా వెంకటేశ్వర్లు

అక్షర విజేత మంగళగిరి...!

కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదల అభ్యున్నతి కోసం పనిచేసే పార్టీ, నాయకుడు లోక్ జనశక్తి పార్టీ అధినేత చిరాగ్ పాశ్వన్ అని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం ఉదయం మంగళగిరి పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ 24 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మొన్న జార?ండ్ ఎన్నికల్లో ఒక్కచోటే పోటీ చేసి ఎమ్మెల్యే గెలిచామని బీహార్ లో ఐదు ఎంపీలతో పాటు కేంద్ర మంత్రిగా చిరాగ్ పాశ్వన్ ఉన్నారన్నారు.2029 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో పార్టీ జెండా రెపరెపలాడెందుకు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. గిరిజన నాయకులు మాదిగాని గురునాథం మాట్లాడుతూ రామ్ విలాస్ పాశ్వన్ రాకతో దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణాల పేదలలో సంచలనాత్మక మార్పు వచ్చిందన్నారు. ఎన్డీఏ మిత్రపక్షమైన ఈ పార్టీతో అభివృద్ధి, సంక్షేమంతో ముందుకెళ్తామని చెప్పారు. తొలుత రామ్ విలాస్ పాశ్వన్ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతా వెంకటేశ్వర్లు కేకును కోసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేడిద ప్రకాష్ బాబు గుంటూరు, ఎ.యోహన్ తెనాలి గోలి శారద మంగళగిరి, దున్నవ విజయ్ కుమార్ మంగళగిరి, వైకుంఠం రత్నకుమారివిజయవాడ జొన్నలగడ్డ విజయ్ కుమార్ పల్నాడు వై.రాజ్ కుమార్నంద్యాల కారుమంచి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐడిఎల్ డిగ్రీ కళాశాలతో ఒడిగోస్ ఎంఒయు...

అక్షరవిజేత, కాకినాడ:

నగరంలోని ఐడిఎల్ డిగ్రీ కాలేజీతో ఒడిగోస్ ఎంఒయు ఒప్పందం చేసుకుంది. బుధ వారం ఐడిఎల్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ఐడిఎల్ డిగ్రీ కాలేజీ కంప్యూ టర్ సైన్స్ హెచ్డి జీవన్ కాంత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, అకాడమిక్ డైరెక్టర్స్ రంజిత్, వాసు, వైస్ ప్రిన్సిపల్ కామరాజు, ఒడిగోస్ మేనేజింగ్ డైరెక్టర్స్ వార వినోద్, వార సత్యనారాయణ పాల్గొని ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఒడిగోస్తో ఎంఒయు చేసుకోవడం సంతోషకరంగా ఉ ందన్నారు. ఒడిగోస్ మేనేజింగ్ డైరెక్టర్స్ వార వినోద్, వార సత్యనారాయణ మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక వ్యవస్థలో కంపెనీల యొక్క అవసరానికి తగ్గినట్టుగా విద్యార్థులను తయారు జేస్తున్న తమ సంస్థ అధికారికంగా ఐడిఎల్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఫుల్ స్టాక్, యుఐ, యుక్సకోర్సెస్ మీద శిక్షణ ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఎంఒయు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఒడిగోస్ మీద ఉన్న నమ్మకంతో ఎంఒయు చేసుకున్ని కళాశాల యాజమాన్యంకు వారు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు సరియైన పద్దతిలో నేర్చుకుంటే కేవలం 4 నెలలో ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒడిగోస్ ఫౌండర్స్ మేరీ జ్యోతి, మేనేజర్స్ శిరీష, లారా, కో-ఆర్డినేటర్స్ మౌలిక, రామ, పద్మ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఒయు చేసుకున్న ఒడిగోస్ నిర్వాహకులను సివైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్

## అయినవిల్లి మండలం చింతనలంక
# జాంబవుల పేటలో అగ్నిప్రమాదం..

అక్షర విజేత అయినవిల్లి



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం లో ప్రమాదంలో ఆరు ఇళ్లు దగ్ధం నిరాశ్రయులైన ఆరు కుటుంబాలు సుమారు 25 లక్షల ఆస్థినష్టం సభవించినట్లు అంచనా సవరపు సుబ్బారావు, సవరపు నాగూర్, ముమ్మిడివరపు వెంకట్రావు, సవరపు రత్నం, సవరపు సోమరాజు, కొల్లు దుర్గ లకు చెందిన ఇళ్లు పూర్తిగా అగ్నికి ఆహుతి విద్యుత్ స్థభం వద్ద షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదం సంభవించిదని తెలుపుతున్న స్థానికులు స్థంభం ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉందని విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోలేదని గ్రామస్థుల ఆరోపణ కట్టుబట్టలతో సహా, నగదు, విలువైన వస్తువులు కాలిపోవడంతో కన్నీరు, మున్నీరవుతున్న కుటుంబాలు..

# కృత్రిమ అవయవాల తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే







## -గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

అక్షర విజేత, దేవరపల్లి

గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం గొల్లగూడెం వద్ద గల భారతి వికలాంగుల ఆశ్రమంలో కృత్రిమ అవయవ పరికరాలు తయారీ కేంద్రాన్ని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండి దివ్యాంగులకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అనంతరం కృత్రిమ అవయవాల పరికరాలను పరిశీలించారు. దివ్యాంగుడు కు స్వయంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు. కృత్రిమ కాలు అమర్చారు. ఈ కార్యక్రమంలో. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డి సువర్ణ రాజు, బంధపురం సర్పంచ్ కాట్రగడ్డ పరమేశ్వరరావు,(గాంధీ) ఆశ్రమ నిర్వాహకుడు కాగిత భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు నివాళులర్పించిన రాజీవ్ థామస్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మారుముడి థామస్.

అక్షర విజేత: చింతలపూడి.



అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహిళోద్ధారకుడు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఏలూరు జిల్లా చింతలపూడి లోని రాజీవ్ థామస్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మారుమూడి థామస్ స్థానిక మేడబడి సెంటర్లో గల పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధారణ కు కృషి చేశారని సామాజిక సంస్కరణల ఉద్యమంలో పూలే ఒక ప్రముఖుడని అన్నారు. జ్యోతిరావు పూలే మరియు అతని భార్య సావిత్రిబాయి పూలే భారత దేశ అట్టడుగు వర్గాల మహిళలకు విద్యను అందించడంలో ఎనలేని కృషి చేసారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. లెనిన్,మద్దా.ఆనంద్ (పండు) పాల్గొన్నారు.

# కమ్యూటేషన్ ఆఫ్ పెన్షన్ (సి వి పి) రికవరీ పై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

## -హర్షం వ్యక్తం చేసిన విశ్రాంత ఉద్యోగులు

అక్షర విజేత, దేవరపల్లి

సి వి పి రికవరీ పై 135 నెలలకు పరిమితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి సూర్య ప్రకాశరావు పేర్కొన్నారు. దేవరపల్లి విశ్రాంత ఉద్యోగులు భవనంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యవర్గ నిర్ణయం మేరకు తూర్పుగోదావరి జిల్లా నుండి 90 మంది రాష్ట్రం మొత్తం నుంచి 2000 మంది విశ్రాంత ఉద్యోగులు తమ కమ్యూటేకేషన్ రికవరీని 135 నెలలకు పరిమితం చేయాలని రాష్ట్ర హైకోర్టులో కేసు దాఖలు.చేయడం జరిగింది. హైకోర్టు విశ్రాంత ఉద్యోగుల వాదనలు విన్న తర్వాత రికవరీని 135 నెలలు పూర్తి అయిన తర్వాత నిలుపుదల చేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఆ ఉత్తర్వులు ఆధారంగా రికవరీని 135 నెలలు పూర్తయిన వారికి నిలుపుదల చేయమని రాష్ట్ర ప్రభుత్వం డిటిఏ వారిద్వారా మెమో ఉత్తర్వులు ఇప్పించడం విశ్రాంత ఉద్యోగులకు ఎంతో ఊరటనిచ్చింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ముఖ్యమంత్రి కి ధన్యవాదములు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పళ్ళ సత్యనారాయణ మూర్తి, కోశాధికారి దాసరి సాయిబాబా, జిల్లా ఉపాధ్యక్షులు పప్పు వెంకట రామారావు, ఈడుపుగంటి నాగేశ్వరరావు, గద్దె కృష్ణ రావు, ఎలమాటి సత్యనారాయణ, పాల్గొని హర్ష%శీ% వ్యక్తం చేశారు. సీనియర్ లాయర్



గంగమ్మ నాయుడు కి మన వాదనలు వినిపించి మధ్యంతర ఉత్తర్వులు ఇప్పించినందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అభినందనలు తెలియజేశారు

# సెపక్ తక్రా జాతీయస్థాయి పోటీలకు రామన్నపాలెం విద్యార్థిని ఎంపిక

## -విద్యార్థులను అభినందించిన హెచ్ఎం పేరం రవీంద్రనథ్



అక్షర విజేత దేవరపల్లి

ఈనెల 26 27 తేదీల్లో నంద్యాల జిల్లా నందికొట్కూరులో జరిగిన రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీల్లో దేవరపల్లి మండలం రామన్నపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మంచిలి లాస్య అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. రాష్ట్రస్థాయి పోటీల్లో బాలురు జట్టు మొదటి స్థానం, బాలికల జట్టు ద్వితీయ స్థానం సాధించారు. ఈ పోటీల్లో వై. అంతోని, ఎం అఖిల్, ఎం. లాస్య, ఎం. తేజశ్రీ, కె. సుభాషిని పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను. హై స్కూల్ హెచ్ఎం పేరం రవీంద్రనాథ్ , పిడి టి సరస్వతి ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందించారు

## సిసి రోడ్లు నిర్మాణాన్ని పరిశీలించిన తెలుగుదేశం నాయకులు



**అక్షర విజేత, దేవరపల్లి**

గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో చంద్రబాబు నాయుడు కాలనీ నందు పది లక్షల రూపాయల వ్యయంతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్లను గురువారం దేవరపల్లి తెలుగుదేశం నాయకులు సుంకర దుర్గారావు, ఉప్పులూరు రామారావు పరిశీలించారు వారి వెంట పంచాయతీ కార్యదర్శి నిట్టా రవి కిషోర్ ఉన్నారు.

## సర్కార్ బడిలో కార్పొరేట్ స్థాయిలో చదవాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డి రావాలి...

**- సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అని రంగాలలో రాణించాలని ఎంతగానో కృషి చేశారు పూలే..**

**(ఎమ్మెల్యే. మురుగుడు హనుమంతరావు)**



**అక్షర విజేత మంగళగిరి...!**

మహాత్మ జ్యోతిరావు పూలే 134వర్ధంతి సందర్భంగా గుంటూరు జిల్లా మంగళగిరి ఆత్మకూరు జాతీయ రహదారి నందుగల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నియోజకవర్గ సమన్వయకర్త సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి ఎమ్మెల్సీ మురుగుడు,హనుమంతరావు.సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి మరియు ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం సంతోషంగా ఉంది.సమాజంలో మహిళలు పురుషలతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని ఎంతగానో కృషి చేశారు.ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే ద్వారా మహిళలు చదువుకునే అవకాశాన్ని కల్పించారు.కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు విద్య మీద సీత కన్ను వేసారు.కార్పొరేట్ విద్య వ్యవస్థని వ్యాపింప చేయాలనే ఉద్దేశంలోనే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి, చంద్రబాబు పనిచేస్తున్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కార్పొరేట్ స్థాయిలో పేద ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువు అందించారు.సర్కార్ బడిలో కార్పొరేట్ స్థాయిలో చదవాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్, నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎ.పి.ఎన్.జి.జి.ఒ'లు అసోసియేషన్ మండపేట యూనిట్ వారి ఆధ్వర్యంలో అంగర లో ఉచిత వైద్య శిబిరం



**అక్షర విజేత కపిలేశ్వరపురం**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం అంగర లో శ్రీ బలుసు రుద్రయ్య మెమోరియల్ ట్రస్ట్, అంగర వారిచే నిర్మించబడిన నూతన బ్లాక్ లో ఎ.పి.ఎన్.జి.జి.ఒ' లు అసోసియేషన్ మండపేట యూనిట్ వారి ఆధ్వర్యంలో అంగర లో ఏర్పాటు చేయబడిన ఉచిత వైద్య శిబిరం లో రాజమహేంద్రవరం కు సంబందించిన డా. శ్రీలేఖ – శ్రీ సాయిరాం డెంటల్ హాస్పిటల్ మరియు ఇంప్లాట్ సెంటర్, డా. ఎస్. విజయ –అగర్వాల్ కంటి హాస్పిటల్, డా. రఘు హీలియస్ ఆర్థో ఒబ్జట్ హాస్పిటల్, డా. యశ్వంత్ – పల్స్ కార్డియాక్ హాస్పిటల్ వారు 176 మంది కి పరీక్షలు చేసి, చికిత్స ను అందించారు. ఈ శిబిరంలో అవసరమైన వారికి ఇ. సి. జి, 2డి ఈకో మరియు బి. యం. ఐ ఉచితంగా చేశారు. ఈ శిబిరంలో మండల అభివృద్ధి అధికారి శ్రీమతి రత్నకుమారి, వైద్యాధికారి డా. పి. యన్. యస్. డి. రత్నకుమారి, ఇ. ఒ. పి. ఆర్. డి శ్రీ మోహన్, ఎ.పి.ఎన్.జి.జి.ఒ'లు అసోసియేషన్ మండపేట యూనిట్ అధ్యక్షులు జె. మల్లికార్జునుడు, ఉపాధ్యక్షులు డి. సుధాకర్, డి. సి. మెంబర్ టి. ఇమ్మానుయేల్, యు. టి. ఎఫ్. నాయకులు ఆర్. సురేంద్ర, ఐ. సూరిబాబు మరియు వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం, దూబచర్ల గ్రామానికి చెందిన కొవ్వూరి జ్యోతి కి, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన 117992/- రూపాయలు చెక్కును అందజేసిన గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ఆహ్వానం మేరకు ఢిల్లీ పర్యటనలో పాల్గొన్న పెన్మెత్స సుబ్బరాజు

**అక్షర విజేత, దేవరపల్లి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ చీఫ్ కొణిదల పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనలో భాగంగా యువ పారిశ్రామికవేత్త దేవరపల్లి మండలం. సూర్యనారాయణపురం గ్రామానికి చెందిన పెన్మెత్స సుబ్బరాజు ను. ఆహ్వానించారు.

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన పలు కార్యక్రమాల్లో పవన్ వెంట సుబ్బరాజు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ







**-ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు**


**అక్షర విజేత, దేవరపల్లి**

గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలంలో. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చేతులు మీదుగా పంపిణీ చేశారు మండలంలో, నల్లజర్ల గ్రామానికి చెందిన గన్నిన కృష్ణ మూర్తి కి, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 104005/- రూపాయలు కొమ్మిశెట్టి వీర వెంకట బాలయోగి కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 115299 /- రూపాయలు, జగన్నాథపురం గ్రామానికి చెందిన మారుబోయిన కొండలరావు కి, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 104871/- రూపాయలు చెక్కులు అందజేసిన గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పేట పట్టణ మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు విజ్ఞప్తి

**అక్షర విజేత చిలకలూరిపేట**

పురపాలక సంఘ పరిధిలోని మెప్మా విభాగం ద్వారా స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా గ్రూపులు) సభ్యులకు జీవనోపాదులు, ప్రభుత్వ పథకాల ద్వారా ఎక్కువ లబ్ధి చేకూర్చాలని సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎస్ హెచ్ జి ప్రొఫైలింగ్ యాప్ ను రూపొందించినారు. ఈ యాప్ ద్వారా డ్వాక్రా సంఘ సభ్యుల వాస్తవ వివరాలను సేకరించి ఆన్లైన్ చేయుచున్నారు. కావున పట్టణ పరిధిలోని ఎస్ హెచ్ జి సభ్యులందరూ మీ యొక్క గ్రూపు వివరాలు మరియు వ్యక్తిగత వివరాలను ఆర్పిలకు అందజేయవలసిందిగా కోరుచున్నాము. దీనిలో ఎటువంటి అపోహలకు తావు లేదు. సంఘ సభ్యురాలు యొక్క వ్యక్తిగత వివరాలు సేకరించడం ద్వారా వారికి ఎటువంటి నైపుణ్య శిక్షణలు అవసరము అనేది గుర్తించి వారికి జీవనోపాదులు కల్పించుట మరియు వారి ఆర్థిక స్థితి మెరుగుపరచుటకై, ప్రతి మహిళ సొంత వ్యాపారాలు పెట్టుకునేందుకు ప్రోత్సహించడం జరుగుతుంది. కావున డ్వాక్రా గ్రూపు లోని అందరు సభ్యులు తప్పనిసరిగా ఆన్లైన్ నందు నమోదు చేయించుకోవలెను.ఈ కార్యక్రమం ఈ నెల నవంబర్ 13 వ తారీఖు నుండి జరుగుతున్నది. ఇప్పటివరకూ ఆన్లైన్ చేయించుకొనని సంఘ సభ్యులు ఎవరైనా ఉన్నట్లయితే వారందరూ ఈ నెల నవంబర్ 30 వ తారీకు లోపల మీ ఏరియా ఆర్పీ ల ద్వారా ఎస్ హెచ్ జి ప్రొఫైలింగ్ యాప్ నందు ఆన్లైన్





చేయించుకొని ప్రభుత్వ పథకాల లబ్దిని పొందగలరు.

**ముఖ్య గమనిక...**

తగు సమాచారం కొరకు వెంటనే మీ పరిధిలోని ఆర్పీలను, సీ.ఓ లను మరియు పురపాలక సంఘంలోని మెప్మా విభాగమునందు సంప్రదించగలరు.కమిషనర్ చిలకలూరిపేట పురపాలకసంఘం.

# మార్పు మొదలైనట్టే

ఉదయం ఎనిమిది గంటలు. అల్పాహారశాల రద్దీగా ఉంది. ఇంతలో రామారావు అక్కడికి వచ్చాడు. తనకు కావలసిన అల్పాహారం చెప్పాడు. వెంటనే అక్కడ ఉన్న వ్యక్తి రామారావు కోరిన అల్పాహారాన్ని పొట్లాలు కట్టసాగాడు. "వద్దు వద్దు" అంటూ తను తెచ్చుకున్న గిన్నెలో అల్పాహారాన్ని పెట్టించుకున్నాడు రామారావు. పొట్లాలు కట్టేవాడు విసుక్కున్నాడు.ఇదంతా చూస్తున్న రామారావు పక్కింటి సుబ్బారావు "రామారావు గారూ, అందరూ పొట్లాలు కట్టించుకుంటుంటే మీరు మాత్రం గిన్నె తెచ్చుకున్నారు. మీరు తెలివైన వాళ్ళనా మీ అభిప్రాయం?" అన్నాడు. సమాధానం చెప్పకుండా నవ్వుతూ వెళ్ళిపోయాడు రామారావు నాలుగు రోజుల తర్వాత ఒకరోజు సాయంత్రం ఆరుగంటల సమయం. కర్రీపాయింట్ రద్దీగా ఉంది. రామారావు అక్కడికి వచ్చాడు సాంబారు అడిగాడు. వాళ్ళు క్యారీ బ్యాగ్ లో వేసి ఇవ్వబోతే వద్దని తను తెచ్చుకున్న గిన్నెలో పోయించుకున్నాడు.బంగాళదుంప కూర కొనుక్కోవటానికి అక్కడికి వచ్చిన పక్కింటి సుబ్బారావు రామారావును గమనించాడు. రామారావును చూసి హేళనగా నవ్వుతూ "ఊరందరిదీ ఒక దారి ఉలిపికట్టెది ఒక దారి" అన్నాడు " వేడివేడి సాంబారు, కూరలను క్యారీ




బ్యాగ్‌లో వేసుకుని పట్టుకెళ్తే క్యారీ బ్యాగ్ కరిగి ఆ పదార్థం ఆహారంలో కలుస్తుంది. దాన్ని తిన్న వాళ్ళు ప్రమాదకరమైన జబ్బుల బారిన పడతారు. అల్పాహారం, కూరలను వీలైనంత వరకు ఇంట్లో తయారు చేసుకోవటం ఉత్తమం. తప్పనిసరై బయట నుండి తెచ్చుకోవాల్సివస్తే గిన్నెలనే ఉపయోగించాలి" అన్నాడు రామారావు."జనం అంతా వేరేదారిన పోతుంటే మీ ఒక్కరి వల్ల ఏమవుతుంది? అంతా మిమ్మల్ని వింతగా చూస్తున్నారు" అన్నాడు సుబ్బారావు "వందమంది నన్ను వింతగా చూసినా, ఒక్క మనిషైనా నన్ను చూసి మారితే చాలు. మార్పు మొదలైనట్టే" అన్నాడు రామారావు మర్నాటి నుండీ సుబ్బారావు క్యారీ బ్యాగుల స్థానంలో గిన్నెలను వాడటం మొదలెట్టాడు.





# భీమవరంలో చెడ్డి గ్యాంగ్ మాదిరి దోపిడీ ముఠా హల్చల్...

**-దొంగతనం ప్రయత్నం జరక్క ముందే నిందితులను అరెస్టు చేసిన టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాళీ చరణ్...**

**-ది 28:11:2824 వ రాత్రి జరిగిన బందీ పోటు దొంగతనం ప్రయత్నం....**

అక్షరవిజేత,భీమవరం:

ఫిర్యాదుదారుడు భీమవరం చెందిన వేగేశ్న రంగరాజు %ం/శీ% శ్రీరామరాజు వయస్సు 68 "సం" ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులను అరెస్టు చేయడం జరిగింది అనంతరం భీమవరం జిల్లా పోలీస్ కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతి థిగా జిల్లా ఎస్పీ ఆదాన్ నయీ మ్ ఆస్మి ముఖ్య అతిథి గా పాల్గొనడం జరిగింది. అనం తరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముద్దాల వివరాలు కాకినాడ జిల్లా పరపూడి మండలం, రాజు పూడి గ్రామం చెందిన గంపల ఆనంద బాబు తను చేస్తున్న ఇంటర్నేషనల్ కార్పొ రేషన్ యొక్క నేచురల్ ప్రోడక్ట్ వ్యాపారంలో నష్టాలు రావ డంతో, వ్యాపారం వల్ల లాభం లేదని ఎక్కడైనా ధనవంతుల ఇళ్ళను చూసి వాటిని దోచు కుని విలాసవంతంగా బతకా లనే ఉద్దేశంతో భీమవరం వంశీ కృష్ణ నగర్ ఏరియాలో వున్న వేగేశ్న రంగరాజు ఇంటిని ఎం చుకుని గంపల ఆనందబాబు "అతని స్నేహితుడు బత్తిన రవీంద్ర కుమార్ ను కలిసి ఒక పథకం ప్రకారం ఆ ఇంటిని దోచుకుని, అవసరమైతే ఆ ఇంటిలో ఉన్నవాళ్లను చంపి అయినా ఒక్కసారిగా ధనవం తులు కావాలని నిర్ణయించు కుని దానికి బత్తిన రవీంద్ర కుమార్ స్నేహితుడైన గోనిపా టి నానికి వారు దొంగతనం చేయాలనుకున్న ఇంటి గురిం చి చెప్పి వారికి తోడుగా ఒక గ్యాంగ్ ను తయారు చేయమ ని చెప్పగా దానికి గోనిపాటి నాని కాకినాడ ఏరియాలో ఉండే తన స్నేహితులైన దార్తి దుర్గా నవీన్, గేదెల శ్యామ్ సత్య పెరప్రసాద్, చింటూ అనువార్లను మరియు గోనిపా టి నాని అతని బంధువైన రాజమండ్రి కి చెందిన దడాల శివశంకర్ అను అతని ద్వారా రాజమండ్రి కి చెందిన గుంట రత్నకుమార్ దొంతుమల్ల శ్యామ్, ఉప్పు కుమార్ రాజు, ఘంటసాల భవాని శంకర్, నొక్కు నాని బాబు అనివార్లను ఒక బ్యాచ్ గా తయారుచేసి వారు 12 మంది కలిసి ఒక పథకం రచించుకుని వారు దోచుకోవాలనుకుంటున్న ఇంటిని రెండుసార్లు





(10.11. 2024 మరియు 20,11,20 24) రక్కీ చేసి ఆ ఇంటి మీద వారికి పూర్తిగా అవగాహన వచ్చిన తర్వాత ది 23 11 2024వ తేదీ రాత్రి రెండు కార్లలో బయలుదేరి మార్గమ ధ్యలో అవసరమైతే ఇంట్లో ఉన్నవారిని చంపియనా దొంగ తనం చేయాలని ఉద్దేశంతో పెద్ద సుత్తి, గుణపం, ఇనుప రాడ్డులు, పొడవాటి పదునైన కత్తులు, వాళ్ళను గుర్తుపట్ట కుండా ఉండడానికి ముఖానికి మంకీ క్యాపులు, చేతికి గ్లాజు లు, నెల్లటి షర్ట్ తీసుకుని భీమ వరం వచ్చి రాత్రి ఒంటి గంట సమయంలో సదరు ఇంటికి దొంగతనానికి వెళ్లగా ఆ ఇంటి వాచ్మేన్, ఇంటి ఓనర్ గట్టిగా కేకలు వేసేసరికి అక్కడ నుంచి పారిపోయినవారు, ది.23.11. 2024 రోజున దొంగతనం చేయడం కుదరకపోయేసరికి అదే ఏరియాలో బాగా డబ్బు న్న వారి ఇళ్ళలో మరలా దొంగ తనం చెయ్యడానికి ది. 27.11. 2024 తేదీన పై వారిలో 9 మం ది మరల రెండు కార్ళ్లు, రెండు మోటార్ సైకిల్ మీద భీమవరం వచ్చి భీమవరంలోని ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ రోడ్డు పక్కన, దగ్గర వేచి చూస్తూ ఉండగా భీమవరంటూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కి వచ్చిన సమాచారంపై తని సిబ్బంది తో ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగినది. ముద్దాయిలు 12 మంది. అరెస్ట్ అయిన వారు "9 మంది, పరారీలో ఉన్న వారు ముగ్గురు. ముద్దాయిల వివ రాలు (1.) గంపల అనంద బాబు, తండ్రి మోహనరావు, వయస్సు 45 సంవత్సరాలు, కులము ఎస్.సి మాదిగ, పోస్ట్ ఆఫీసు ఎదురుగా, మెయిన్ రోడ్డు, రాజుపాలెం గ్రామం, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా,2. బత్తిన రవీంద్ర కుమార్, తండ్రి రామకృష్ణ, వయస్సు 23 సంవత్సరాలు, కులము ఎస్.సి మాల. వి. కే రాయపురం గ్రామం, సామ ర్లకోట మండలం, కాకినాడ జిల్ల(3.) గోనుపాటి నాని బాబు, తండ్రి పాపారావు, వయస్సు 21 సంవత్సరాలు, కులము ఎస్.సి మాల, ఏ.కే. రాయపురం, సామర్లకోట, కాకినాడ జిల్లా(4.)చడాల శివ శంకర్. తండ్రి ప్రకాశం.




వయ స్సు 21 సంవత్సరాలు, కుల ము ఎస్సి మాల, సింహా చలం నగర్, సచివాలయం వెనుక. రాజమండ్రి 111 టౌన్.(5.) గుంట రత్న కుమార్ తండ్రి హిమల రావు, వయస్సు 22 సంవత్సరాలు, కులము కళిం గ, సింహాచల్ నగర్, రాజమం డ్రి.(6.) దొంతుమల్ల శ్యాం తం డ్రి కృష్ణ, వయస్సు 27 సంవ త్సరాలు, సింహాచల్ నగర్, ఫస్ట్ స్ట్రీట్, రాజమండ్రి.(7.) ఉప్పు కుమార్ రాజు తండ్రి వెంకటేశ్వరావు, వయస్సు 22 సంవత్సరాలు, కులము వడ్డెర, పేపర్ మిల్ దగ్గర, వెంకట స్వామి నగర్, రాజమండ్రి(8.) గంటశాల భవాని శంకర్ తండ్రి చిన్ని బాబు, వయస్సు 22 సంవత్సరాలు, కులము: కాపు, మున్సిపల్ కాలనీ, రాజమండ్రి.(9)నొక్కు నాని బాబు, తండ్రి సత్తి బాబు, వయస్సు 21 సంవత్సరాలు, కులము: ఎస్సి మాల ్ప్రతిపాడు,యేలూరు, క్యారీ మార్కెట్ దగ్గర, సింహచ లనగర్, రాజమండ్రి.పరారీలో ఉన్న వారు :1.దార్తి దుర్గా నవీ న్, కాకినాడ2. గెద్దాడ శ్యామ్ సత్యా వర ప్రసాద్,కాకినాడ3. చింటూ రాజమండ్రి ముద్దాయి లు వద్ద నుంచి స్వాధీన పరు చుకున్న ఆయుధాలు వివరా లుసీజర్: పెద్ద సుత్తి, ఇనుప రాడీ లు పొడవాటి పదునైన కత్తులు, గునపం, మంకీక్యా ప్స్, గౌజులు, త్రాడు, స్వాధీన పరచుకోవడం జరిగింది ఈ కేసును త్వరితగతిన దర్యాప్తు చేసి ముద్దాయిలను అరెస్టు చేసిన భీమవరం టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాళీ చరణ్ మరియు వారి సిబ్బంది నీ జిల్లా ఎస్పీ క్యాష్ రివార్డ్ ఇచ్చి అభినందించడం జరిగింది. సమావేశంలో అడిషనల్ ఎస్పీ వి భీమారావు డి.ఎస్.పి జై సూర్య టూ టౌన్ సబ్ ఇన్స్పె క్టర్లు రెహమాన్ ఇశ్రాయేలు తదితరులు పాల్గొన్నారు